జమీన్ రైతు

Regd. No.
H. NL. 18
సంపుటి: 56
సంచిక: 36

6-9-85
శుక్రవారం
12 పేజీలు
75 పైసలు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి

పదవీ విరమణ వయస్సును 55 సంవత్సరాలకు తగ్గించడంవల్ల రిటైరైన ఉద్యోగులనందరినీ తిరిగి వెంటనే చేర్చుకోవాలనిలేదా వెనుకటి వేతనాలతో సహా వారికి లెక్కకట్టి ఇవ్వాలని సుప్రీంకోర్టు ఇటీవల తీర్పు ఇవ్వడంతో రాష్ట్ర ప్రభుత్వం సంక్షోభంలో పడిపోయింది. ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును తొందరపాటుతో హఠాత్తుగా తగ్గించిన ముఖ్యమంత్రి శ్రీ రామారావు ఇప్పుడు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అమలుచేసే విషయంలో కూడా అదే శైలితో కూడిన ప్రకటనలుచేస్తూ తనగోతి తానే తవ్వుకుంటున్నారని రాజకీయ వర్గాలవారు అభిప్రాయపడుతున్నారు.

సుప్రీంకోర్టు తీర్పును విమర్శిస్తూ ముఖ్యమంత్రి ఢిల్లీలో ప్రకటనచేసి, మరింత ఊబిలోకి కూరుకుపోయారు. ఇది రామన్న నయానికి. అంతే సోమవారంనాడు ముఖ్యమంత్రి చేసిన ప్రకటన కారణంగా శాసనసభలో తీవ్ర గందరగోళం చెలరేగి సభ అర్ధాంతరంగా మరునాటికి వాయిదా పడిపోయింది. ఈ సమస్యపై మిత్రపక్షంవారుకూడా కాంగ్రెస్ (ఐ) తో ఏకీభవిస్తున్నారు.

ముఖ్యమంత్రి సుప్రీంకోర్టు తీర్పును విమర్శించడం ఇక్కడి రాజకీయవర్గాల

వందిమాగధుల మాటలు విని..

వారిని దిగ్భ్రాంతికి గురిచేసింది. తదనంతరం పరిణామాలవల్ల మిత్రపక్షంవారు, తెలుగుదేశం అభిమానులు, తీవ్రంగా ఆందోళన పడుతున్నారు. వాస్తవానికి సుప్రీంకోర్టుతీర్పును అమలు చేయాలనినిర్ణయం తీసుకొనికూడా, చుట్టుమూగినవంది మాగధుల సలహాల కారణంగా తిరిగితప్పటడుగులు వేస్తూ ముఖ్యమంత్రి కవ్వింపు ప్రకటనలు చేస్తున్నారని తెలుస్తున్నది.

దారు. గతనెల 25వ తేదీన మంత్రి వర్గ సమావేశం తీసుకున్న నిర్ణయాల మేరకు ముఖ్యమంత్రి సోమవారంనాడు సభలో ప్రకటనచేస్తారనిఅనుకున్నారు. కాని ఆలోపున ముఖ్యమంత్రి మనస్సు మారిపోయింది. తీర్పుపై తిరిగి రివ్యూ పిటిషన్ వేసేందుకు అదనపు అడ్వకేట్ జనరల్ మనోహర్ తో ప్రభుత్వం సంప్రదింపులు ప్రారంభించింది. కావున

విమర్శకాదని, అభిజ్ఞవర్గాల కథనం. తెలుగుదేశంప్రభుత్వానికి సన్నిహితంగా వుండే న్యాయనిపుణులొకరు ఈ ప్రసంగ పాఠాన్ని రూపొందించారని వారన్నారు. అయితే ఆ న్యాయనిపుణుడు, మరికొందరు వందిమాగధులు ముఖ్యమంత్రిని పూర్తిగా తప్పుదోవపట్టించారని, సుప్రీంకోర్టును విమర్శిస్తే రాగల పరిణామాల లోతుపాతులు తెలిపివుందికూడా అయన

ఎన్టీఆర్ గోతిలో పడుతున్నాడు!

సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన రెండుమూడు రోజులకే అత్యవసర మంత్రివర్గ సమావేశం జరిగింది. ఎట్టిపరిస్థితులలో కూడా రిటైరైనవారిని తిరిగిఉద్యోగాల్లోచేర్చుకోకూడదని తీర్మానించుకున్నారు. వారిలో 58 సంవత్సరాలు నిండినవారికి వెనుకటి నుంచి వేతనాలు కట్టిఇవ్వాలని, 58 నిండకుండా ఇంకా సర్వీసు వున్న వారికి పనిలేకుండానే చేయబోయేకాలానికి జీతం లెక్కకట్టి ఇవ్వాలని తీర్మానిం

సభలో ప్రకటనచేయాలని. రివ్యూ పిటిషన్ వేయబోమని హామీయివ్వాలని ప్రతిపక్షాలు కోరగా అందుకు ప్రభుత్వం తిరస్కరించింది. తర్వాత ఢిల్లీలో జరిగిన ముఖ్యమంత్రుల, హైకోర్టు న్యాయమూర్తుల సమావేశంలో పాల్గొని ముఖ్యమంత్రి సుప్రీంకోర్టుతీర్పును విమర్శించి నాదంతో కథమరింత పాకానపడింది.

సుప్రీంకోర్టు తీర్పును ముఖ్యమంత్రి కావాలనే విమర్శించారని, తెలియకచేసిన

పని మరింత రచ్చకీడ్చారని సన్నిహిత వర్గాలవారు చెప్పారు. చుట్టుమూగినవారి మాటలువిని ముఖ్యమంత్రి ఎక్కడికి వెళుతున్నారో ఆయనకే తెలియడం లేదు అని ఒకఅధికారి వ్యాఖ్యానించారు.

ముఖ్యమంత్రి సుప్రీంకోర్టు తీర్పును విమర్శించినదృష్ట్యా ఇప్పుడిక సుప్రీంకోర్టుకు రివ్యూ పిటిషన్ పెట్టుకోబోరని భావిస్తున్నారు కాగా ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలనే సమస్యవుంది. ఇందు

కోసం 75 కోట్ల రూపాయలనుంచి 100 కోట్ల రూపాయలమేరకు ఖర్చు వ్యయం చేయవలసివుంటుందని అంచనా వేస్తున్నారు. అసలే లోటుబడ్జెట్‌తో ఇబ్బంది పడుతున్న ప్రభుత్వానికి ఇదొక అదనపు భారంగా పరిణమించింది 1985-86 వార్షిక ప్రణాళిక 1044 కోట్ల రూపాయలకు ఖరారుచేయాలంటే రాష్ట్రప్రభుత్వానికి తగిన వనరులులేవని, అందుకోసం 200 కోట్ల రూపాయల అదనపు ఆదాయం సమకూర్చుకుంటే తప్ప ఖరారు చేయడం సాధ్యంకాదని, ప్రణాళికా సంఘం చెప్పినమేరకు ప్రభుత్వం 100 కోట్ల రూపాయల కొత్తపన్నులను ఇప్పటికే వేసింది. ఇంకో వందకోట్ల రూపాయలమేరకు మరోదఫా పన్నులు విధించాలని ఆలోచిస్తుండగా సుప్రీంకోర్టు తీర్పు పిడుగులాగావచ్చింది. ఇప్పుడిక ఏకంగా మరో 200 కోట్లరూపాయల పన్ను ప్రతిపాదనలను పరిశీలిస్తున్నది.

శాసనసభలో కోరంచేదువంటి సంఘటనలనుకూడా సునాయాసంగా తప్పించుకున్న ముఖ్యమంత్రి, ఈ వివాదంలో చాలా ప్రతిఘటనను ఎదుర్కోవలసి వచ్చింది. ఇది ఇంతటితో ఆగదని ఎన్. టి. ఆర్ కు సభ బయటకూడా గొంతులో వెలక్కాయలాగా పరిణమిస్తుందని పరిశీలకుల భావన.

రుచికి! శుచికి!

VIJAYA BETEL NUT POWDER MANUFACTURING WORKS, NELLORE

విజయ

విజయ వక్కపొడి

నాణ్యమైన పీటీ వక్కతో, ఘుమఘుమలాడే
సుగంధ ద్రవ్యములతో సమ్మిళితమైన వక్కపొడి

విజయ మాత్రమే

ఒకసారి వాడిచూచిన మీరే చెప్పగలరు.

మా
విజయ డీలక్స్ వక్కపొడి
విజయ కిళ్ళీ వక్కపొడి
విజయ 25 పై. వక్కపొడి
విజయ 10 పై. డీలక్స్ వక్కపొడి
విజయ 5 పై. డీలక్స్ వక్కపొడినే
ఎల్లప్పుడూ వాడండి.

ప్రొ : బండారు సుబ్బారెడ్డి
ఫోన్ : 5885 పిపి

విజయ బీటల్ నట్‌పౌడర్ మాన్యుఫాక్చరింగ్ వర్క్స్

16/15, మర్రిపాటివారి అగ్రహారం, ట్రంకురోడ్డు, నెల్లూరు-524 001

నెల్లూరు వదలివెళ్ళి ప్రముఖులైన పెద్దలు

రావి నారాయణరెడ్డి పూర్వులు నెల్లూరువారా?

నెల్లూరులో పుట్టి పెరిగి నెల్లూరు వదలివెళ్ళాకే కొంతమంది ప్రముఖులైనారు. నెల్లూరులోనే వుండి ప్రముఖులైనవారు లేకపోలేదు. అల్లాడి వారు నెల్లూరు వదలి మద్రాసు చేరిన తర్వాత కృష్ణస్వామి అయ్యర్ ప్రముఖ న్యాయవాదియై దేశ రాజ్యాంగ నిర్మాతలలో ఒకరైనారు. పైగ కోట శేషాచలపతి ప్రముఖ న్యాయవాది అయింది. ఆ విస్మృత హైకోర్టు జడ్జి అయింది నెల్లూరు వదలిన తర్వాతనే. ఆయన తండ్రి [illegible] చెంగయ్య గారు నెల్లూరు [illegible] లలో ఒకరు. పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా, మునిసిపల్ ఛైర్మన్‌గా ఆయన ఒక వెలుగు వెలిగారు. కొంతమంది కొంటె పెద్దలు పైథునాం చెంగయ్య అని పేరు పెట్టారు. తర్వాత చెంగయ్య [illegible] ఒక తర్కం. పాత నెల్లూరు వాళ్ళకే తెలుసు దీని గూఢార్థం. పంజాబీలో "చెంగా హైటీ"; అంటే చాల సుందరంగా వుందని అర్థం. చెంగాయ్ గురించి పంజాబీలకు అప్పటికి తెలుసో తెలియదో! నెల్లూరు ప్రక్కజిల్లా చెంగల్పట్టు చాల [illegible] బోతుంది [illegible], సూళ్ళూరుపేటలో వుంది చెంగాళమ్మగుడి. శ్రీకళమూర్తి చెంగాళమ్మ.

"సూళ్ళూరుపేట చెంగాళమ్మ
నీవు ఒక్కదానివమ్మా
కొమ్ములు తిరిగిన పోతులమ్మ"

....

ఇంత కథ వుంది! ఆ "చెంగా" శబ్దంలో!

అట్లాగే వై. వి. రావు నెల్లూరు వదిలాడు, మేటి సినిమా దర్శకుడైనాడు. నెల్లూరు రంగనాయకుల దేవాలయం గాలిగోపురం నిర్మాణంలో ఎతగుడిపాటి వారికి ఒక చరిత్ర స్థానం వుంది. ఎతగుడిపాటి వెంకటాచలం పంతులుగారు వై. వి. రావుగారి పితామహుడు. పుచ్చలపల్లి సుందరయ్యను చెప్పండి. నెల్లూరు వదలి విజయవాడలో మకాం పెట్టి కమ్యూనిస్టు ఉద్యమంలో ఉత్తమ నాయకుడై, తర్వాత పార్లమెంట్‌లో అంతిమ శ్రేయోభిలాషులుగా గుర్తింపు [illegible] ఆ యులు కూడా [illegible] లో కృష్ణ ఒడ్డునే జరిగాయి చాలమంది కమ్యూనిస్టులకు గూడ తెలుసో తెలియదో. తెలంగాణా ఆంధ్ర మహాసభ నాయకుడు, తెలంగాణా సాయుధపోరాట నాయకుడు, ప్రథమ పార్లమెంటులో పండిట్ నెహ్రూ కంటే ఎక్కువ ఓట్లు సంపాదించిన కవిత, వక్త, రావి నారాయణరెడ్డి పూర్వులు నెల్లూరు నుండి వెళ్ళినవారే ఇక అమరజీవి పొట్టి శ్రీరాములు గురించి చెప్ప

> **నా నెల్లూరు జ్ఞాపకాలు**
>
> ❖ ❖ ❖
>
> ప్రొఫెసర్
>
> కండాడి శేషాద్రి

నక్కర లేదు. భారతదేశ స్వాతంత్ర్యం కొరకు కొందరు సిక్కు ప్రముఖులు, పంజాబీలు కామగాటమారు అనే ఓడను తయారు చేసి దానిలో మందుగుండు సామానులు పెట్టి భారతదేశంలో విప్లవం లేవదానికి ప్రయత్నించారు. వీరు గదర్ పార్టీకి చెందిన నాయకులు. వారి పన్నాగాలు బ్రిటిష్ ప్రభుత్వమునకు తెలిసిపోయి వారందరికీ యావజ్జీవ శిక్ష విధించారు. ఆ గదర్ పార్టీలో ఒకరైన దర్శి చెంచయ్యగారు నెల్లూరు వైశ్యకులమునకు చెందిన ప్రముఖుడు. ఇట్లాంటివి ఎన్నో! అన్నిచోట్లలోగూడ ప్రముఖులున్నారు. నేను నెల్లూరి ప్రత్యేకత గురించి చెప్పడం ఏలాంటి జిల్లా దురభిమానంతో కాదు.

నెల్లూరీయులైన నేటి యువకులు, నెల్లూరేతరులు గూడ ఒకటి రెండు తెలుసుకోవటంలో ఆనందం వుంది. కొంత హాస్య ప్రధానంగా వుండే పుట్టలను అదే దృక్పథంతో చూడమని, వేళాకోళమని అనుకోవద్దని ప్రార్థన.

ఆత్మస్తుతికంటే ఆత్మ విమర్శ గొప్పది. ఆ ఆత్మ విమర్శయొక్క ఒక అంశమే తనను గురించి తాను హాస్య దృక్పథంతో, సహనంతో పరీక్షించుకోవడం. ఇది నెల్లూరివారిలో చాల ఎక్కువ. తమ్ము గురించి తామే జోక్కులు వేసుకోడం పరిపాటి.

నెల్లూరనంగానే తంగడి తీతవాళ్ళు, దేవళం, పెన్నక్క- మొలగొలుకులను పండించే పినాకిని పట, వెంకటగిరిరాజా గారి "ఎతుబడి" కళాశాల, టాకీరోడ్డు తిప్పరాజువారి సత్రం, గోడ చారిత్రాత్మకంగా కనబడని వరే గూడూరు అభ్రకం గనులు, సూళ్ళూరుపేట చెంగాళమ్మ జాతర, కనుమూరు మస్తానయ్య దర్గా, నరసింహకొండ, జొన్నవాడ, సోమశిల, ఉదయగిరి, ఆ తొమ్మిదవ [illegible] చిందిన్న కావలి బిట్రగుంట రైలు షెడ్‌లు వుండనే వున్నాయి.

ఆ కాలంలో, దోమలమయమై, మలేరియా నిలయమై, ఏనాదివారి జన్మస్థలమై వున్న [illegible] గ్రామము శ్రీహరికోట. ఇప్పుడు విజ్ఞాన పరిశోధనలలో అతి ముఖ్యమైన అంతరిక్ష పరిశోధనా కేంద్రమయి విరాజిల్లుతుందని వీరబ్రహ్మం గూడ చెప్పలేదు. పల్లెపాడు పట్నాభిరామయ్య సుతుండు దర్శకుడు కాని పాడుపల్లె శ్రీహరికోట ISRO కేంద్రమునికలలోగూడ తలచేడా మహామనీషి! ఏనాదివారి శ్రేయస్సుకొరకు శ్రమించిన వెన్నెలకంటి రాఘవయ్య కూడ వారి జన్మభూమి అయిన శ్రీహరికోటను గురించి ప్రస్తావన చేయలేదు. పేరుమాత్రం ఎంత సుందరమైనది శ్రీహరికోట. కోకిల పలికిన కవితవలె వుంది. ప్రాచ్యదూషణ బాహ్మల రుచిలో పారితుల్లపొంగారుతుంటే చూచి, స్వర్గించి అనుభవించలేని వెర్రి బ్రాహ్మడు ప్రవరాఖ్యుడు "హా శ్రీహరీ" అని మొత్తుకున్నాడు, భీతచిత్తము అని పెద్దన వర్ణించి అటువక్కకు తిరిగి తమ్ము గొట్టిపోయాడు. వెర్రి వెంగళప్ప అని! పెద్దనే అయితే శ్రీహరీ అంటూ ఆ రెండక్షరములు అన్ని పాపములు హరించునని, కార్యక్రమానికి పూనుకునేవాడుగదా! అటువంటి శ్రీహరికి కట్టిన కోట శ్రీహరికోట, ఏనాది వంశాగ్రణుల పుట్టినిల్లు శ్రీమహావిష్ణువుకి కుల మతములు లేవు. దొంగల దేవుడు రంగనాయకులపేట రంగడు, చెంచుల దేవుడు నరసింహస్వామి.

పాత హయాము గురించి తెలిసినవాళ్ళకు మరల ఒక్కసారి నెమరు వేసినట్లు, కొత్త తరంవారికి కొంచెం వాళ్ళ తల్లిదండ్రులు, అవ్వతాతలు గడిపిన కాలం గురించి తెలపడం నా ఉద్దేశం. పెద్ద రివర్సు వేసి రాసిన విషయం కాదు. నడదాగా చదవడానికి, జ్ఞాపకవీధిలో ప్రయాణం చేయడానికి మాత్రమే- Down the Memory Lane- జీవితం జ్ఞాపకాలకదా. గడచిపోయిన నిమిషం మళ్ళా రాదు. దాని జ్ఞాపకమే మిగిలివుంటుంది. అదిగూడ తుడుచుకుపోతుంది. అప్పుడప్పుడు జ్ఞాపకవీధిలోకి మనం పోతుండాలంటే.

—

> **శ్రీ పెనుశిల నరసింహస్వామివారి దేవస్థానము**
>
> పెంచలకోన - నెల్లూరుజిల్లా
>
> **బహిరంగ వేలము ప్రకటన**
>
> పై దేవస్థాన కార్యాలయమునందు 9-9-85 తేది ఉ, 11 గంటలకు దేవాదాయ ధర్మాదాయశాఖ అధికారుల సమక్షమున ఈ క్రింది ఇజారా హక్కులు బహిరంగ వేలము జరుపబడును.
>
> 1) 10-9-85 తేది నుండి 15-4-86 తేది వరకు మూడు దేవాలయములందు భక్తులు సమర్పించు కొబ్బరి చిప్పలు వసూలు చేసుకొను హక్కు— ప్రథమ ధరావత్తు రు. 500/-
>
> 2) 10-9-85 తేది నుండి 31-8-86 తేది వరకు దేవస్థాన అవరణమునకు సంబంధించిన ప్లేట్ లొగ్గిగుచేసుకొను హక్కు— ప్రథమ ధరావత్తు— రు. 500/-
>
> వేలం షరతులు దేవస్థాన కార్యాలయమునందు తెలుసుకొనవచ్చును
>
> —యజమానం శ్రీరామమూర్తి
>
> కార్యనిర్వహణాధికారి

పినాకినీ తీరం

కృష్ణాపట్నం- ట్రాఫిక్ కష్టం!

కృష్ణాపట్నం రేవుకు మొట్టమొదటి ఓడ వచ్చినందుకు పరవశించిన తరితులైనవారిలో నేనూ ఒకణ్ణి. నిశ్శబ్దంగా, గర్వంగా, ఒక విలాస వినోద విహారాంతి [illegible]గా వుండిన కోపనల్ బంగాళ దాఖిదేశం; పిప్పాకతో, సముద్రంలో సుదూరాన నిలిచివున్న ఓడనుండి ఎరువు తెస్తున్న పడవల ప్రవాహంతో, పడవలనుండి ప్లాట్‌ఫారం మీదకు జరుగుతున్న [illegible] లోడింగుతో, తూకాలు మిషను కట్టులతో, వెంటనే వరుసగా నిలిచివున్న లారీలు బస్తాలు వేసుకొని బయలుదేరడంలో చైతన్యవంతంగామారి నేత్రపర్వం [illegible] అపూర్వ్యం చూపరుల మనసు పులకింప జేస్తున్నది.

ఒక షిప్పు [illegible] ద్ గానదారికే ఒకనెల పట్టేటుంది: అదికాదేమరొ టి వుస్తుంది: అంతే కృష్ణాపట్నం రేవులో ఎరువుల దిగుమతుల కార్యక్రమం అవి [illegible] సాగగలదన మాట. [illegible] అంటే [illegible] ఎట్లా చెప్ప గలం! కడప జిల్లా నుండి బెరైట్ ఎగుమతి [illegible] ఎరువుల దిగుమతి విషయంలో మరి యూరియా [illegible] రెడ్డి [illegible] బెరైట్ [illegible] డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి, కందుల ఓబుల్‌రెడ్డి ప్రభృతులు చూపగలిగితే ఎగుమతులు గూడా ప్రారంభం కావచ్చు! ఇతర అన్ని రేవుల కంటే కడప వారికి కృష్ణాపట్నం దగ్గరగదా!

జిల్లా అభివృద్ధి దృష్ట్యా కృష్ణాపట్నం రేవుకు మొట్టమొదటగా ఓడ రావడం ఎంతో ఆనందం కలిగిస్తుంది, కాని ఓడరాకతో లారీల రాకపోకలు ఎడతెగకుండా తయారు కావడంతో ఆరోడ్డు వాపిగా నెల్లూరుకు వచ్చిపోవడంలో ఇబ్బందులు [illegible] ఎదుర్కోవలసి వస్తున్నది. అసలు ఆ రోడ్డు వెడల్పు తక్కువ; రోడ్డుకు అవైపు ఈవైపు వున్న మార్జిన్ లెవల్స్‌కు సంబంధంలేదు; పైగా [illegible] గుంటలు, పతులు, ఇన్ని కాని లారీకాని రోడ్డుకు పక్కకు [illegible]; ఇతర వాహనాలు ప్రక్కకు దిగాలి! దిగితే గుంటల్లోపడి అతల కుతలం కావడమేకాక మోహానికి బురద కొట్టుకోవాలి. మామూలు ట్రాఫిక్‌లోనే పరిస్థితి ఇంత అధ్వాన్నం; ఇక రోజుకు అదనంగా యాభై అరవై లారీలు వచ్చి పోతుంటే ట్రాఫిక్ పరిస్థితి ఎంతగడ్డుగా, ప్రమాదకరంగా వుండాలో్ ఒకింత పూహించుకోవచ్చు.

రెండేళ్ళ క్రితం అప్పటి రోడ్డురవాణాశాఖ [illegible] ఎల్. జయశంకరరెడ్డి రికి రోడ్డు పరిస్థితి వివరిస్తే, తాయిరోడ్డు లెవలు ఇరువైపులా గులక తోలించారు; రోడ్డు వెడల్పు చాలా సౌకర్యంగా వుండేది. తర్వాతవచ్చిన ఇ. ఇ. శ్రీ సి. వాసుదేవరెడ్డి [illegible] ఎ [illegible] చూపించినట్లు [illegible] తోలిన గులక తొలగించవేశారు. దీనివల్ల రోడ్డు మార్జిన్ లోతు పరమే కాకుండా, గుంటలమయమై పోయాయి; రెండు చినుకులు పడితే రోడ్డుపొడవునా అటు ఇటు చిన్నచిన్న చెరువులే ఏర్పడకొంటి!

ఇంత ముఖ్యమైన ఈ రోడ్డును ఆర్. అండ్. బి శాఖ ఎందుకు ఇంత నిర్లక్ష్యం చేస్తున్నదో అర్థంకాదు. కృష్ణాపట్నం ఓడరేవులో కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి కాబట్టి ఇప్పుడైనా దుస్థితిలో వున్న ఆ రోడ్డు అభివృద్ధిని తలపెట్టమని రోడ్లశాఖ ఎస్. ఇ., ఇ. ఇ. గార్లను కోరుతున్నాము. ఎం. ఎల్. ఏ. రామకృష్ణారెడ్డిగారు ఆర్ధ్రుడు; సమర్థుడు; పట్టుదలవాడే. ఇటువంటి విషయాల్లో అతనెందుకు శ్రద్ధతీసుకోరో ఆశ్చర్యం. నెల్లూరు జిల్లా అభివృద్ధి చరిత్రలో స్వర్ణాక్షరాలలో లిఖించగిన సంఘటన. కృష్ణాపట్నంకు ఓడ రావడం. ఆ కావడపట్టుడుగారు అక్కడ [illegible] చూసైనా వచ్చారా? అనుమానమే!

దీన్నిగూర్చి ఈ శీర్షికలో ఇంతగా ప్రస్తావించడంలో పరమార్థంతోబాటు ముందే చెప్పినట్టు స్వార్థం కూడా వుంది. రోజూ ఆరోడ్డులో నలుగు మైళ్ళు పర్చివాలి. పెరిగిన ట్రాఫిక్కు అనుగుణంగా రోడ్డు లేకపోవడంతో నా ఇద్దరి కాళ్ళ ఆ గుంటల్లో తట్టుకోలేడంలే! రాత్రిపూటైతే ఆ పెద్దవాహనాల లైట్లలో ఇంటివరకు చేరగలనా అనిపిస్తున్నది! సైకిళ్ళు రిక్షాలవారి పరిస్థితి ఇంకెంత ప్రమాదకరంగా వుండాలో్ వూహకందకుండాపోదు.

అయ్యా నాయుడు దశరథరామరెడ్డిగారూ! కృష్ణాపట్నంకు ఓడతోబాటు మా రాకపోకలకు కష్టాలుకూడా తెచ్చిపెట్టావయ్యా!

"అది కాలేజికాదు. చిల్లరకొట్టు"!

నెల్లూరులో నైర్భల నగరమైన స్టోన్‌హౌస్‌పేట వంటి ఒక కాలేజికి సంబంధించి ఒకకార్డువచ్చింది; వ్రాసినవారిపేరు హరిప్రియ అనివుంది. అది నిజమైనపేరో, కల్పితమో తెలియదు.

ఇదేదో కాలేజీ పాఠం వంటి నీరజాలాపుంది. కావలి కాలేజి కానవళకే వెళ్ళింది: వి. ఆర్. కాలేజి కమిటీ ఇక్కడే గబ్బుపట్టింది; ఇప్పుడు ఈ హరిప్రియ వ్రాసింది నెల్లూరులోని మరోకాలేజిని గురించి.

ఈ హరిప్రియ అతో మగో పేరుమ బట్టి తెలిసికోవడం కష్టంగా వుందని కోండి; అవ్రాతలోని ఒకమాట కొరడాతో ఫెటీమని కొట్టినట్లుగా వుంది- "అది కాలేజికాదు; ఒక చిల్లరకొట్టు" అని ఒకేమాట అంటున్నది ఆ కార్డు! "ఆ కాలేజిలో లెక్చరర్ల నియామకానికి ఒక రేటు; విద్యార్థుల సీట్లకు ఒకధర.... చిల్లరకొట్టు పెట్టకొని నిర్భయంగా సిగ్గులేకుండా పరమ అసహ్యంగా వ్యాపారం సాగిస్తున్నారు.... పరిస్థితి ఇవిధంగా వుంటే విద్యార్థులు కాని, జాతం కోరని చైతన్యం ఎంతవరకు వస్తుందో ఆశ్చర్యంగా వుంది."

ఆ కార్డులో వ్రాత ఇది. ఆ కాలేజి ప్రభుత్వం తీసుకోవాలనేది ఆ కార్డు వ్రాత సూచిస్తున్నాదన ఆ కార్డు వంగతి ఈ పీఠి [illegible] కూడా అన తృప్తి అలజడి రాజుకు యూ దవడానికి దీనా శహెచ్చరికగా తీసుకోవచ్చునవిపిస్తుంది కళప్పా తెలుగుగారూ, చిత్తగించండి!

—నసర

అత్యుత్తమమైన మోటార్లు
మగుడుబా
మన్నికగల పంపుసెట్లు.
మగుడుబా
Phone: 5189 Res. 3132
M/s మూర్తి ఇంజినీరింగ్ కం.
మనుబోతుపేరోడ్డు, నెల్లూరు-1.

దాజేశ్వరి స్టీల్స్
హోల్‌సేల్ ఇనుపవ్యాపారము
డీలర్స్ : రాళ్ళి సిమెంటు
ఫీనాఫుహాల్ ప్రక్కన
నెల్లూరు - 524 003
ఫోన్: Off. 3731-3727
కూపర్డ కార్బన్స్, ఆంగ్లేయుడు,
కొండ్స, ఏమెంటు హోల్‌సేల్‌గా
కరపత్రపైన ధరలను లిఖించుము.
పెండపే వంచనలించండి.

జమీన్‌రైతు

అగ్నిపరీక్ష

వుజాద్ ఎన్నికలు వచ్చివస్తున్నాయి. ఇవి రాష్ట్రాధికారం కోసం పోటీ పడ్డ రాజకీయ పక్షాల పాలిటి ఒక పరీక్ష. పార్టీల వైఖరిని బట్టి ఎన్నికలు కాకపోయినా దేశ భద్రతకు కొంతమేరకు ఆటంకం కలుగుతుంది. ఎంతో వేడిగా, ప్రాణవిదంగా మనం కొనసాగుతూ వున్నప్రజాస్వామ్య విధానం, వ్యవస్థ మనగడకు ఇదొక అగ్నిపరీక్ష. అందువల్లనే ఎన్నికల వరిసరాలలో ఉద్రేకాలకు లోనుకాకుండా ఎదురు చూస్తూంది.

ఇందిరాగాంధీ హత్యానంతరం ఆకస్మికంగా ప్రధాని పదవిని చేపట్టిన రాజీవ్ గాంధీ, ప్రస్తుతం వుజాద్ ఎన్నికల్లో కాంగ్రెస్ (ఐ) సాధించవలసిన ప్రాముఖ్యతను గుర్తించి ఎన్నికల ప్రచారంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఆయన ఎన్నికల ప్రచారం ప్రారంభించిన రోజునే ఆయన తల్లి ఇందిరాగాంధీ హత్యకు గురయ్యారు. ఆ సానుభూతి ఆయనకు ఎన్నికలలో ఎంతో ఉపయోగపడింది


కరవుమబ్బులు క్రమ్ముతున్నా ప్రభుత్వం కదలదేమిటి?

ఉదయగిరి, అత్మకూరు తాలూకాలలో కరువుఛాయలు క్రమ్ముకుంటున్నాయి. ఇప్పటికిప్పుడే గోరలుదారి గ్రామగ్రామాన తిష్ఠవేసుకుకూర్చున్నట్లు ఏమాత్రం చూసినా ఎవరివరకరించినా ఒకటే ఆక్రందన-దాహం.... తిండి పైర్లు పొలాల వంగతి దేవుడెరుగు. త్రాగడానికే నీళ్ళులేవు. గ్రామంలో కలమలు, చెరువులు, గుంటలు, వాగులు, వడులు, బావులు, బోర్లు చూసినట్లయితే ఎవరైనా

నెల్లూరు వుచ్చులోక విమర్శకుడు

ముఖ్యమంత్రి

ముఖ్యమంత్రి శ్రీ [illegible] రావు 1 వ తేది నెల్లూరు రాక, ఆయన తిరిగి వెళ్ళిపోయాక ఆయన పర్యటనపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఆయన పర్యటన ప్రారంభానికి ముందే ఆయన ఆరోగ్యం బాగా లేదని, ఆయన పర్యటన రద్దు చేసుకోవాలని కొన్ని పత్రికలు రాశాయి. ఆయన పర్యటన ముగిసిన తరువాత



దోపులను పట్టబోయి మానః బోవడుగా చిక్కిపోయినట్లున్నాడు పాపం ఈ పోలీసాఫీసరు. తనహృదయం దొంగిలించిన కృష్ణం-జాను న వీధిలో నిలవేసి ఏమి రసా న సృష్టించమన్నదో రాధిక-'ఉక్కుమనిషి' చూస్తే తెలిసిపోతుంది!

రేకుంటున్నారు. ఈ సీజనులో మళ్ళీ కొన్ని కొత్త సినిమా కంపెనీలు పుట్టగొడుగుల్లా తలెత్తాయి. ఇక ఇదే అదను అని నిర్మాతలు ఎకాయెకిన ఫిలిం పట్టలు చుట్టేస్తున్నారు. ఈ పరిస్థితిలో మంచి చిత్రాలు ఎలావస్తాయి? ప్రేక్షకులు ఎలా ఆదరిస్తారు?

జయకృష్ణ తీసిన "మద్దుల మనుమరాలు" సూపర్‌హిట్ అయితీరుతుందను కున్నారు చాలామంది. మొదటి మూడు రోజులూ హౌస్‌ఫుల్ కలెక్షన్స్‌తో నడిచిందేగాని. ఆ తర్వాత బాగా డ్రాప్ వచ్చింది. కొందరు కొనుగోలుదార్లకు నష్టాలు మిగిలాయి. "రక్తసింధూరం" కొన్న కొందరు కొనుగోలుదార్ల అదనే లేదు. మళ్ళీ ఎప్పుడో ఆ నష్టం భర్తీ చేసుకోడానికి మరికొన్ని చిత్రాలు కొని చూద్దామన్న ఆశతో మద్రాసుకు వచ్చినా రావచ్చు.

వాళ్ళగతి ఏమైనా మద్రాసులోని నిర్మాతలు, దర్శకులు, తారలు, సాంకేతిక నిపుణుల పరిస్థితి మాత్రం దివ్యంగా వుంది.

రేప్‌సీన్లో

ఒక హీరోయిన్ రేప్‌సీన్‌లో నటించనని మొండికేసింది. ఈమధ్య ఆరోజు మద్రాసు శివారులో ఒక తోటలో షూటింగ్. ఆమె అక్కడికి చేరుకునేవరకు ఆరోజు షూటింగ్ చేయబోయే సన్నివేశమేమిటో ఆమెకు తెలీదు. తెలిశాక "నేను రేప్‌సీన్‌లో నటించను. ముందు నాకు ఈ కథ వినిపించినప్పుడు ఇలాంటి సీన్ వుందని చెప్పారా? చెప్పివుంటే, ఆ చిత్రంలో నటించడానికే నేను ఒప్పుకునేదాన్నే కాదు" అందామె,

"అదికాదమ్మా. మేం కూడా ముందు ఈ సీను అనుకోలేదు. కాని, అడ్వాన్స్ చెల్లించిన కొందరు ఏరియావాళ్ళు ఈ సీన్ ఒకటి వుండితీరాలంటున్నారు. వాళ్ళమాట వినకపోతే ఈపిక్చర్ ...



సంగీత ప్రపంచంలో సామ్రాట్‌వంటి ఎస్. రాజేశ్వరరావును ముఖ్య... వల హైదరాబాదు రవీంద్రభారతిలో సత్కరించారు. కేంద్ర సెనా... సుబ్బరామరెడ్డి ప్రక్కన కూర్చొనివున్నారు.

తమిళచిత్రాలపై తెలుగునిర్మాతలతహతహ

ఈమధ్య ఒక తమిళ చిత్ర నిర్మాత ఒక తమిళ చిత్రాన్ని తీశారు. దాన్ని తమిళనాడులో విడుదల చేయడానికి ముందుగా తెలుగులో డబ్ చేయడానికి నిశ్చయించుకున్నారు. ఎందుకని అడిగితే "మా పిక్చర్‌లోని హీరోకి ఇప్పుడు తమిళనాడులో మార్కెట్ లేదు గాని, ఆంధ్రలో అతని పిక్చర్లంటే పడి చస్తున్నారు. అంచేత, ముందుగా తెలుగు వెర్షన్ విడుదలైతే, అది బ్రహ్మాండంగా ఆడి తీరుతుంది. దాంతో తమిళచిత్రాన్ని ఎక్కువ రేటుకు అమ్మొచ్చు" అన్నాడట ఆ నిర్మాత. ఇప్పుడు తమిళ చిత్రాల ప్రారంభోత్సవాలకు తమిళనాడు కొనుగోలుదారులు హాజరవకపోయినా- తెలుగులో డబ్ చేసే నిర్మాతలు వెంటనే ఎగబడుతున్నారట. అందుకే, డబ్బింగ్ చిత్రాల సంఖ్య అంతకంతకూ పెరుగుతూనేవుంది. వీటిలో కొన్నిటిధాటికి స్ట్రెయిట్ చిత్రాలు తట్టుకోలేకపోవచ్చు. ఈ పరిస్థితి క్రమక్రమంగా విషమించి, మళ్ళీ తెలుగు చలనచిత్ర రంగంలో స్తబ్దత ఏర్పడవచ్చు.

తారలపని హాయిగా వుంది!

కృష్ణ "సింహాసనం" చిత్రాన్ని గుంటూరు ఏరియాకు ఇరవై లక్షలకు అమ్మారన్న వార్త చిత్రపరిశ్రమలో విపరీతమైన సంచలనం కలిగించింది. ఆ విషయాన్ని అటుంచితే- ఇతర నిర్మాతలు కొందరు ఆ రేంజ్‌లోనే తమ హీరోల కున్న డిమాండ్‌కు అనుగుణంగా తమ చిత్రాలకు రేట్లు పెంచేశారు. కొనుగోలుదార్లు మూటాముల్లె సర్దుకొని మద్రాసుకు వచ్చేసరికి రెడీగా పిక్చర్లులేవు. కొన్ని చిత్రాలు సగంలోనే ఆగిపోయివున్నాయి. పూర్తి అయిన ఒకటీ అరా చిత్రాలు కొనుక్కోడానికి కొనుగోలుదారులలో పోటీ ఏర్పడింది. ఇది అవకాశంగా తీసుకుని నిర్మాతలు తమ చిత్రాల రేట్లను మరింత పెంచేశారు. వ్యామోహంవున్న కొనుగోలుదార్లు ఎంత ఎక్కువ రేటు చెప్పినా కొనడానికి వెనుకాడడంలేదు.

ఈ లెక్కన ఈ ఏరియాల వ్యాపారం హిందీ చిత్రాలను మించిపోవచ్చు. కొనుగోలుదార్లకు తాముకొన్న రేటుకి ఎంతగా వసూలుచేస్తే తమకు గిట్టుబాటు అవుతుందో, అంత మార్కెట్ మన చిత్రాలకున్నాయా అన్న ఆలోచనే లేకపోతుంది. గుడ్డెద్దు చేలోపడ్డట్టుంది వాళ్ళతీరు.

ఇటీవల పొగాకు వ్యాపారంలో లాభాలు ఆర్జించినవాళ్ళుకూడా ఓవర్ట్ వడవామనిమద్రాసువాడుతం మొదలెట్టారు, వాళ్ళను బ్రోకర్లు, పిఆర్‌ఓల్లు ...

గతసంవత్సరం 6-9-1984 తేదీన
ప్రాణదానం చేసి, కాపాడిన
శ్రీ డా. జి. రామచంద్రారెడ్డిగారికి
(సింధూర హార్ట్ క్లినిక్, నెల్లూరు-3)
26-2-1985 తేది 'మరోజన్మ'ను ప్రసాదించిన
శ్రీ డా. జి. వి. చెల్వపిళ్ళైగారికి
(అపోలో హాస్పిటల్, మద్రాసు)
ఆదరణ, సహాయ సహకారాలందించిన ప్రిన్సిపాల్, సహోపాధ్యాయులు, మిత్రులు, బంధువులు కుటుంబ సభ్యులకు మా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనములు.
కె. దేవప్రసాద్
కె. భారతీప్రసాద్



ఇదిగో! క్రొత్త
ప్రెస్టేజ్
ఫోన్: 4212
బాబు ఎలక్ట్రానిక్స్
కాపువీధి నెల్లూరు
NAGA

పత్రికలతో హీరోగా...

ఒక వర్ధమాన నటుడు తనకు గుర్రపుస్వారీ, ఈత బాగావచ్చని ఒక సినిమా వారపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలియజేశాడు. అది చదివిన అతని నిర్మాత ఒకాయన నిజమని నమ్మి. అతను కథానాయకను గుర్రంమీద వచ్చి కలుసుకునే సన్నివేశాన్ని కొత్తగా రాయించి. అతన్ని ఔట్‌డోర్ షూటింగ్‌కు తీసుకెళ్ళాడు, తీరా అక్కడికి వెళ్ళాక ఆ నటుడు గుర్రమెక్కలేకపోయాడు. అతనివల్ల ఆ రోజంతా షూటింగ్ ఆగిపోయింది. తనకు గుర్రపుస్వారీ బొత్తిగా తెలీదని. తన పబ్లిసిటీ కోసం ఆ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అలా అబద్ధమాడానని ఒప్పుకున్నాడు పాపం. కాని, మూడురోజుల అద్దె వృథాగా చెల్లించి, ఎంతో ఖర్చులు భరించి ఆ గుర్రాన్ని ఔట్‌డోర్‌కు తీసుకెళ్ళిన నిర్మాత ఎలా ఊరుకోగలడు? అప్పటికప్పుడు ఎవరో డూప్‌ను ఆ హీరో లాగా రప్పించి, పిగ్గుపెట్టి షూటింగ్ జరపమన్నాడు దర్శకుడితో. కాని ఆ నటుడే ఔట్‌డోర్ నుంచి మద్రాసుకు తిరిగొచ్చాక మరోసినిమా వారపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆ చిత్రంలో తను డూప్ లేకుండానే గుర్రపుస్వారీ చేసినట్లు ప్రగల్భాలు పలికాడు. అదివిన వాక ఆ దర్శక నిర్మాతలంతా, ఔట్‌డోర్‌కు వెళ్ళిన ఆ యూనిట్‌లోని వా... నవ్వాలో ఏడ్వాలో తోచలేదట.

దూరదర్శిని పోటీ

నిర్మాతలంతా కలిసికట్టుగా కూర్చుని "దూరదర్శిని"లో ప్రదర్శించడానికి తమచిత్రాల రేట్లను విపరీతంగా పెంచేశారు. వీళ్ళకు తగినబుద్ధి గరపాలన్నట్లుగా దూరదర్శిని వాళ్ళు చతుర్థీలాంటి ప్రముఖ డైరెక్టర్‌లచేత టి.వి. కార్యక్రమాలు తయారుచేయడం మొదలెట్టారు, పైగా కొందరు ప్రకటనకర్తలు సమర్పించే స్పాన్సర్డ్ కార్యక్రమాలలో చక్కని నిడివిగల... న్నాయి. "కజని, హమ్‌లోగ్, ... జింగీ" లాంటి కార్యక్రమాలు జనాన్ని విపరీతంగా ఆకర్షిస్తున్నాయి. అదివారం మధ్యాహ్నం గోద్రెజ్ కంపెనీ సమర్పించే "కజని" టి.వి. సీరియల్ ప్రసారమయ్యే సమయాలలో చాలా ప్రాంతాల అందరూ టి.వి. సెట్లముందే కళ్ళప్పగించి చూస్తూ కూర్చుండిపోతున్నారు. తత్ఫలితంగా ఆ రోజు మధ్యాహ్నం మార్నింగ్ షో సినిమాలకు హాజరయ్యే ప్రేక్షకుల సంఖ్య అంతకంతకు తగ్గిపోతోందట. ఇటువంటి టి.వి. ...

...చ్చినా నటించను

...!" అని నిర్మాత ప్రతిమాలాడు.
...ది మీ ఖర్మ!"
...లాగంటే ఎలాగమ్మా! మీరు
...' అవకేట్ "యాది"
...ంచెప్పలుబా చెప్పండి. నేను రేప
...నటించకూడదని ముందుమంచే
...వస్తున్నాను. ఇప్పుడూ అంతే.
...జే. మీరు వాట అడ్వాన్స్‌గా
...డబ్బుకు వాపస్ చేసేస్తాను.
...లేను బేనుగాండి"
...ంచుర్నిజాక ఇంకో పటిం బుక్
...ంటే ఆ రామగోపాలర్లు ఒప్పు
...

...అవస్థ మీరువడండి. అన్నా
...బున్నాశావని అంటే ఎలా!"
...వాలంటే మీకు ఇస్తానున్న డబ్బు
...మరో వాడవేలు ఎక్కువ ఇస్తా-

"నేను చర్చినా తెరనీనలో పాల్గొనబడను పాల్గొనను."

"...ట్లా పాల్గొనవో చూస్తా!" అన్నాడు చివరికి నిర్మాత ఉక్రోషంతో. ఆక్రోశంతో అనాటి షూటింగ్ కేన్సిల్ చేసేరాడు.

తారకు కోపమొచ్చినా, నిర్మాతకు కోపమొచ్చినా, నష్టపోయేది నిర్మాతే.

ఈ గొడవ ఏమి మలుపు తిరుగుతుందో.

అసభ్యకరమైన పోస్టర్లపై మనరాష్ట్రంలో కూడా ధ్వజం

అశ్లీలమైన సినిమా పోస్టర్లపై కొన్ని అంతేతర రాష్ట్రాలలో ప్రభుత్వం తృణం పెత్తారని "ఆమీర్ రైతు"లో ఇటీవలవచ్చిన వార్త విజయవాడలో కొందరి కళ్ళు తెరిపించి, గొప్ప సంచలనం కలిగించింది. హుటాహుటీగా కొందరు సమావేశమై అసభ్యకరమైన సినిమా పోస్టర్లు, హోర్డింగ్స్ వుండకూడదని, అశ్లీలమైన సాహిత్యంగాని పత్రికాని నిర్మించరాదని తమ విజ్ఞాపనను పున్నత పోలీసు అధికారి శ్రీ వ్యాస్ దృష్టికి తీసుకొచ్చారు. ఆయనకూడా తగుచర్య తీసుకుంటామని హామీ ఇవ్వడం ముదావహం.

తిరుపతి రెడ్డి తాజా చిత్రం

డాక్టర్‌గా ఎం. తిరుపతిరెడ్డికి ప్రత్యేకం నాడి బాగా తెలుసు. అందుకే ఆయన అందర్నీ ఆకట్టుకునే కారిస్మాలా తీస్తుంటారు. సంయుక్తా మూవీస్ కొత్తచిత్రం పేరు "విజ". సెప్టెంబర్ 1 నుంచి షూటింగ్, చిరంజీవి, జయప్రద, విజయశాంతి, జగ్గయ్య, రంగనాథ్, మాకర ప్రసాద్, పేలు, లక్ష్మిపల్లి నటిస్తున్నారు, కథ: సంచూరి బ్రదర్స్. పాటలు: వేటూరి. మ్యూజిక్: చక్రవర్తి. కెమెరా: లక్ష్మీంగ్. కళ: తోటతరణి. ఎడిటింగ్: కె వెంకటేశ్వరరావు, నిర్వహణ: కె. ధనుంజయరెడ్డి. సమర్పణ: కె. వరసారెడ్డి సహనిర్మాత: పి. శ్రీధర్ రెడ్డి. చిత్రానువాదం, దర్శకత్వం: ఎ. కోదండ రామరెడ్డి.

రావుగోపాలరావు చిత్రం

వందమూరి బాలకృష్ణ నాయకుడుగా రావుగోపాలరావు సమర్పణలో ఆయన బావమరిది ఎస్. జయరామారావు నిర్మించే కె. పి. క్రియేషన్స్ చిత్రానికి పరుచూరి సోదరులు స్క్రిప్టు తయారు చేస్తున్నారు. పాటలు: వేటూరి. సంగీత: చక్రవర్తి. కెమెరా: ఎస్. టి. ఆర్. మరో కుమారుడు వందమూరి మోహనకృష్ణ.

సినీ హీరోగా హీరో కొడుకు

ఎన్. టి. ఆర్. తన కొడుకును సినిమా హీరో చేశాడు. అలాగే కృష్ణకూడా తన కొడుకు హీరోగా ఒక చిత్రాన్ని త్వరలో నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్నారు. తన కొడుక్కీ తక్కువ కాదు— అంటూ శోభన్‌బాబు గారు కూడా తన కొడుకు ... హీరో. ఒక చిత్రాన్ని ... చేస్తారు, ... నాగార్జున ... ఎం. బి. ఎ.

లంజనీరింగ్ అభ్యసించాడు. అంగిక వాచిక అభినయంలో శిక్షణ పొందాడు. ఈ యువకుడు నటించే మొదటి చిత్రం అన్నపూర్ణా స్టూడియోస్‌లో సెప్టెంబర్ 20వ ప్రారంభమవుతుంది. వి. మధుసూదనరావు డైరెక్టరు. చూద్దాం ఈ అబ్బాయి అదృష్టం ఎలా వుంటుందో! ఇది చిత్రవిచిత్రమైన ఇక్కడ ఎవరి జాతకాలు ఎలా వుంటాయో ఎవరూ చెప్పలేరు. ఏదైనా కృతంపరకు శోభన్‌బాబు, తను నటించే చిత్రంలో తన కొడుకు ప్రభుకు కూడా ఒక ముఖ్యమైన పాత్ర ఇవ్వాలని నిర్మాతలను ఒప్పిస్తూ వచ్చారు. అదేం విచిత్రమో వాళ్ళిద్దరూ కలిసి నటించిన చిత్రాలు వరుసగా ఫ్లాప్ అవుతూ వచ్చాయి. దరిమిలా శోభన్ తన కొడుకుకు సిఫారసు చేయడం మానేశాడు. తన కొడుకు ధరించదగిన పాత్రలుంటే వాటికి ఆనీ కాంత్‌ను వేసుకోమని సలహా ఇస్తూ వచ్చారు. ఇప్పుడు ఆ కొడుకు ప్రభూకు అసలు మార్కెట్టే లేదు.

శతదినోత్సవం జరుపుకొంటున్న తొలి ఎం. ఎస్. రెడ్డి చిత్రం

సహజకవి మల్లెమాల సుందరరామిరెడ్డి దక్షిణాది సినీరంగంలో కుటుంబ కథాచిత్రాల నిర్మాతగా మంచి పేరు తెచ్చుకున్నారు. ఆయన తన చిత్రాలను ... సూత్రాలనూ తొలి తెలుగు చిత్రం ... తన



పసిడిపంజరంలో రామచిలుకలాగా కూర్చున్న విజయశాంతి ప్రేమభిక్ష అర్థిస్తున్నట్లున్నాడు సురేష్. చిలుకా గోరింకలవలె చూడముచ్చటగావున్న ఈ జంట, ఇద్దరు మొనగాళ్లలో మనకు కనువిందు చేస్తారు.

లక్ష్యమొప్పి వెతవేస్తూనే కూడా వచ్చారు. ఆర్థికంగా విజయం సాధించకపోయినా ఉత్తమ చిత్రాలను నిర్మించారన్న తృప్తి ఆయనకు దక్కింది. చివరకి "పల్నాటి సింహం" ఆయన కోర్కె తీర్చింది. "ఈ విజయం గర్వకారణమైంది కాకపోయినా విజయాన్ని వెతుక్కుంటూ బహుదూరం నడిచి వచ్చి అలసిపోయిన నాకు కాస్త సేదదీర్చుకునే అవకాశం ఈ చిత్రం కల్పించింది" అంటూ ఆయన సంతోషంతో అందరూ పాలుపంచుకోవాలనే ఆకాంక్షతో "పల్నాటిసింహం" శతదినోత్సవాన్ని సెప్టెంబరు 18వ తేదీ మద్రాసులోని శ్రీరాజరాజేశ్వరి కల్యాణమండపంలో ఘనంగా జరుపబోతున్నారు.

ఇంతవరకు కథ్‌రైటర్ కవిగా వున్న ఎం.ఎస్ రెడ్డి ఆ తరువాత కూడా నిర్మాత అయ్యారు. దక్షిణ భారత అతి పెద్ద ఆరుగుల గంభీరమైన విగ్రహం, ఈ కారణంగానే చిత్రనిర్మాతకు ... నిర్మాతలలో ఎక్కడ ఏ ఉత్సవం జరిగినా దాని వెనుక ఆయన హస్తం ... వుంటాయి.



ఎన్. టి. రామారావు ఇటీ... సభ్యుడు శ్రీ తిక్కవరపు...

...బద్ధాలు

...వికి నిర్మాత ఆ హి... మైన ...తో ప్రత్యేకమైన చిత్రాలు ...తో ఆకలాంతం లేదు.

...వరి, రాఘవేంద్రరావు ...డైరెక్షన్‌లో ఒకే సంస్థ ...ంచే రెండు చిత్రాలు

...యమూర్తి సంస్థ సెప్టెంబర్ 9వ ...గ్ ప్రారంభించే "నేనే జు-నేనే" ...చిత్రంలో మోహన్‌బాబు, ...రజని, ప్రభాకరరెడ్డి, గొల్లపూడి ...రావు నటిస్తారు. మ్యూజిక్: కె.వి. ...ఉ. కెమెరా: వి. ఎల్. రాయ్. ...: పర్వతనేని, కథ, స్క్రీన్ ...టలు, పాటలు, దర్శకత్వం: ...నారాయణరావు.

...ప్పరాజా ... కాంబినేషన్‌తో ...బర్ 21న ప్రారంభోత్సవం జరిగే ..."బ్రహ్మ" చిత్రంలో జయసుధ, ...నారాయణ, నూతన్ ప్రసాద్, రావు ...కాష్, గిరిబాబు, అల్లు రామ ...య్య మాడా ... ము... ...ంతరం, ... ముప్పు ... ...నటిస్తారు కథ: ... ...పి. పాటలు: వేటూరి మ్యూజిక్, ...రాఘవులు. కెమెరా: కె ఎస్. ... నిర్మాత, ... డైరెక్షన్: ...చవేంద్రరావు.



మహికో విత్తనాల విశిష్టతలు:
• వంశ శుద్ధత-అత్యంత నాణ్యమైన మూల విత్తనాల నుండి ఉత్పత్తి చేయబడినవి. • భౌతిక శుద్ధత. • మొలకల అధికత. • శక్తివంతమైన పెరుగుదల. • శిలీంద్ర నాశినులు మరియు క్రిమి కీటకనాశినులతో శుద్ధి చేయబడినవి. • నిపుణుల పర్యవేక్షణ క్రింద ఉత్పత్తి చేయబడి నిరంతర మరియు పరీక్షల తర్వాత మంజూరు చేయబడినవి.

Quality Seed
mahyco® Seed

మహారాష్ట్ర హైబ్రిడ్ సీడ్స్ కంపెనీ లిమిటెడ్ పో బాక్స్ నం. 27, సర్దార్ పటేల్ రోడ్, జాల్నా-431 203.

3BROTHERS/MAD/2583 తె

శుభాశీస్సులతో

-శివారెడ్డి

బి. మనోరమ

అందచందముల్లో అమ్మాయిలక్కాయి
ఎద్దరాలకె పిదా కొద్ది లేద
స్వీట్, హాట్ బొయ్య పెంచినద్దాను
ఆశీర్వీర్ల విందు అందుకోట్లు!

ఆనం పద్మజ

ఆనం పద్మజ పెళ్లికి
శేఖరేగాడు ఎక్కోతినుండి ఆరాల్
దేవికి తప్పుకుదంటుగ
యూనోటికి అల్లరోకటే ఇంపార్టెంటూ!

గృహప్రవేశం

నాయుకవికి అర్వకేటు సుబ్బారెడ్డి
అంటె పేవిందే మితభక్తి
అందమైన మహాదు అలాంటిదోక
ఉండే
పీకు నర్తకాల మాకు తాడు!

గొప్ప విందు

ముందు ముందు గొప్పవిందుంది
బెజవాడ
రామచంద్రారెడ్డి చిన్నతండి
రొయ్య, పిష్షు, మటను రుచిమాన్త
దిక్కా!
అరగిన్త లేపె హాజరౌత!

బహిరంగ వేలము నోటీసు

శాంతి విజయ పాన్ బ్రోకర్స్

(P. B. L. No. 18/79-80)

ప్రొ. మియాచంద్ కె జైన్

13,861, అచారిపీధి, నెల్లూరు-1

వారివద్ద 1979 నవంబరు; 1980 జనవరి, ఏప్రెల్, అక్టోబరు, నవంబరు, డిసెంబరు; 1981 జనవరి, మార్చి, ఏప్రెల్, మే, జూన్, జులై, ఆగస్టు, నవంబర్, డిసెంబర్; 1982 జనవరి, ఫిబ్రవరి మార్చి, జులై, సెప్టెంబర్, అక్టోబర్ నవంబర్ ఏరియా డిసెంబర్ నెలంలో కుదువవుంచి, విడిపి చకోవని, కాలవరిమితి దాటిన అక్షర క్వాటరాగుకో ఇవ్వంచిన, కుదువ వస్తువులు 29-9-85 ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం 1 గంట వరకు పైఅడ్రసునందు బహిరంగ వేలముద్వారా విక్రయించబడును.

బి. వెంకటేశ్వర్లు

జిల్లా వేలముదారు (కుదువ వస్తువులు)

జన్నవాడ-524 331

ప్రకటన

నెల్లూరు టౌన్ మద్దువతివారివీధి కాపు తనుజు పోలా సుబ్బరాయుడు గారి భార్య లక్ష్మీదేవమ్మ ఇందుమూలముగా తెలియ జేయునది.

నెల్లూరు టౌన్ కిప్పరజువారివీధి కాపురస్తుడు పట్నపీసు వెంకోబరావు కుమారుడు శివరామారావు, పట్నపీసు అమరగిన్ని మైనరు అయినందున గార్డియన్ తండ్రి శివరామారావు గార్లవద్ద నేను 31-3-85 తేదిన నెల్లూరు టౌన్ తిప్పరాజువారివీధిలో గల 17వ వార్డు డోరు నెం. 172రు అసెస్మెంటు నెం. 15590 గల ఇంటికి సంబంధించి విక్రయ అగ్రిమెంటు నాపేర వ్రాయించి ఇచ్చియున్నారు. విక్రయ ప్రతిఫలమునకు గాను నేను రు. 5000/-లు అక్షరములా అయిదువేల రూపాయలు చెల్లించి యున్నాను. అగ్రిమెంటు అమలులో వున్నది. సదరు ఆస్తిని గురించి ఇతరులకు వారు ఏలాటి విక్రయములుగాని అగ్రిమెంట్లుగాని వ్రాసిఇచ్చిన అవి చెల్లనేరవనియు, నన్ను బద్ధవరచవవిన్ని తెలవదమైనది.

-పోలా లక్ష్మిదేవమ్మ

నెల్లూరు, 4-9-85

మైపాడు గ్రామపంచాయితీ

టెండరు నోటీసు

నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలములోని మైపాడు గ్రామపంచాయితీ ఏరియాలో 40,000/- అంచనాతో మ్యూజిక్ లెట్రిన్స్ కట్టుటకు 22-9-85 తేది పంచాయితీ కార్యాలయంవద్ద సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. డిపాజిట్టు రు. 1000/-లు వర్వంచ్ పేరుతో చెల్లించవలయును. ఇతర వివరములకొరకు పంచాయితీ కార్యాలయము పని చేయు వేళలతో తెలుసుకొనవలయును.

దువ్వూరు రాధాకృష్ణారెడ్డి

సర్పంచ్



శ్రీ చొక్కా రంగయ్యగారు

(రిటైర్డు సబ్ రిజిస్ట్రార్, తిరువతి)

29-8-85 తేదిన తనువు చాలించి శ్రీ దత్తాత్రేయునియందు ఐక్యమైనారు. వారి ఉత్తరక్రియలు 12-9-85 తేది మూలాపేట రాజా గారిపీధి. 20/97 స్వగృహమున జరుపబడును.

అల్లు, అల్లుడు : వి. మల్లికార్జునరావు మేనేజర్, పంచాయతి సమితి, వెంకటగిరి

భార్య: శ్రీమతి చొక్కా లక్ష్మమ్మ

కుమార్తెలు: 1) కామిశెట్టి సరోజిని
2) పీరాబత్తుని మోహనాంబ

మనుమరాళ్ళు 1) అల్లూరుశెట్టి విశ్మల మోహనరావు
2) పీరాబత్తుని పీరజ

చి. యశిల, మందిమమరాలు

కుల్దూరు గ్రామపంచాయితీ

టెండరు నోటీసు

నెల్లూరుజిల్లా కలువాయి మండలం కల్లూరు గ్రామపంచాయతీకి ఈ క్రింద కనుపరచిన లైటింగు ఆర్టికల్స్ 1985-1986 సంవత్సరమునకు దఫాలవారిగా సప్లయి చేయుటకుగాను తేది 20-9-85 మధ్యాహ్నం 2 గంటలవరకు సీలువేసిన టెండర్లు ఈ దిగువ సంతకము చేసిన వారిచే కాని వారిచే అనుమతించబడిన వారిచేగాని స్వీకరించబడును. అదేరోజు సాయంత్రము 4 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షమున టెండర్లు తెరువబడును. మిగతా వివరములను ఆఫీసు పనిచేయు వేళలందు అడిగి తెలుసుకొనవచ్చును.

వివరము: 40 వాట్సుల ట్యూబులైటు బల్బులు మైసూరు కంపెని ఆథరైజుడు డీలర్సు. పింగణి ఇత్తడి, స్క్రూపైపు హోల్డర్లు, 1/18 కావర్ వైరు.

అంచనా రు. 20-00

లక్కాకుల సోమిశెట్టి సర్పంచ్

అంతర్థానం

(9వ పేజీ తరువాయి)

ఈ సంఘటనలన్నీ ఈ కేసులో అనుమానంను మరింత పెంచుతున్నాయే తప్ప తగ్గించడంలేదు. ఇంతకూ 8 తేది రాత్రి శ్రీనివాసులు నెల్లూరుకు వచ్చాడా? వస్తే, రోజే మాలకొండయ్యను కలిశాడా? కలిస్తే వారిద్దరిమధ్య ఏదైనా ఘర్షణవంటిది జరిగిందా? తర్వాత అక్కడినుండి అతను ఎవరితోకలసి పోయాడు? భక్తవత్సలం, శ్రీనివాసులు ఇద్దరూ ఎప్పుడూ కలిసే వుంటారట. ఆ దినంకూడా వీరిద్దరూ కలిసి తిరిగారా, లేదా? శ్రీనివాసులు ఎక్కడకుపోయిందీ తెలియకుంటే, చిత్తూరుకు పోయాడని అతని బంధువులకు మాలకొండయ్య, భక్తవత్సలంలు ఎందుకు చెప్పారు? ఫిర్యాదు 29 తేదీవరకు పోలీసులకెందుకు ఫిర్యాదుచేయలేదు?

శ్రీనివాసుల ద్వారా మాలకొండయ్యకు ఎన్ని రోడ్డు ప్రమాదాల కేసులు వచ్చాయి? వాటి ఎంతెంత న్యాయవాదికి ఎంతెంత మృతుల బంధువులకు ముట్టినాయి? శ్రీనివాసులు పేచీపెట్టుకోడానికి ఈ కేసుల్లో ఏదైనా ఆస్కారం వుందా? అవకతవకలేమైనా జరిగివున్నాయా?

శ్రీనివాసులు తనంతట తానుగా ఇంటి నుంచి పరారీ కావలసిన అవసరాలేమీ వున్నట్లులేదు. అతనికా అలవాటుకూడా వున్నట్లులేదు? అటువంటప్పుడు అతన్ని ఎవరైనా అదృశ్యంచేశారా? లేక అంతం చేశారా? అంతకు అవకాశం, అవసరం ఎవరెవరికి వున్నాయి? పైకి కన్పించే విషయాలు పట్టిచూస్తే కేసుల పేచీలు తప్ప ఇంకే సమస్యలూ వున్నట్లులేదు.

పోలీసులు ఈ విషయంలో లోతుకు దిగి విచారించి, అనుమానితులు యెంత పెద్దవారైనా నిర్బంధంలోకి తీసుకుని నిజానిజాలు బయటకుతీయడం అవసరం.

యాలు మాత్రుకుని, ఎగుమతి ఆర్డర్లగోడగం మిల్కో తీసుకోవడం దేశానికి మేలని చాలాచాలా అవసరంకూడానని, అందుగో పెద్ద విన్పాటు. పాపం వంతో షంతో తిరిగివచ్చిన ప్రతినిధివృందం తీవ్ర దూషణ చర్చించింది! ఒక్క గూడూరుకేకాదు; మొత్తం దక్షిణ భారత వ్యాపారంనే దివాలా తీయిస్తూందట మిల్కో!

ఈ ప్రతినిధివృందంలో ఎం. ఆర్. రెడ్డి, ఎన్. జనార్దనరెడ్డి, అల్లూరు ఆదిశేషారెడ్డి ముఖ్యులు.

జిల్లావార్తలు

(4వ పేజీ తరువాయి)

నికంగా చంపాడట.

జల్లి దాసుకు పార్వతమ్మతో ఎనిమిదేళ్ళ క్రితం పెళ్ళయిందట. ఆమెది పుత్తూరు గ్రామమట.

కొంతకాలం క్రితం ఆ ప్రబుద్ధుడు మరొక మైనర్ బాలికను పెళ్ళాడి, నేరుగా ఇంటికేతెచ్చి కాపురం చేయ సాగించాడట. దీనిపై భార్యాభర్తలకు తరచు ఘర్షణ జరిగేదట. 25 తేది రాత్రి కూడా భర్త ప్రవర్తనపై విసిగిన పార్వతమ్మ జగడం పెట్టుకున్నదట. ఆ కోపంలో అతడు ఆమెను కొట్టి చంపి, వెంకటగిరికి దగ్గరగా రైలుపట్టాలపై పడేసి వచ్చాడట.

తెల్లవారి కొందరు గ్రామస్తులు శవం చూసి పోలీసుకు చెప్పడంతో అసలుకథంతా బయటకువచ్చింది. ఆ భర్తగారు, తన భార్య ఆత్మహత్య చేసుకున్నదని పోలీసులతో బొంకాడటట. ఆ కల్లిబొల్లి మాటలునమ్మక పోలీసు అతడ్ని అరెస్టు చేసినారు. దర్యాప్తు జరుగుతూంది.

గూడూరు వార్తలు

(4వ పేజీ తరువాయి)

అంగీకరించారట. పోయిన ప్రతినిధి బృందం చాలాసంతోషంగాతిరిగివచ్చింది

అయితే పీటురాగానే మిల్కోనుంచి గూడూరుకు మరొక వర్తమానం అందింది. శేక్మగారు తన అభిప్రా

సంచాంగము

ఉత్తరకార్తె

13-9-85 తేది శుక్రవారం పగలు 10-09 గంటలకు ఉత్తరకార్తె ప్రవేశం.

సెప్టెంబరు తిథులు

7 శని అష్టమి రా 2-04 గం వ.
8 ఆది నవమి రా 3-15 గం వ.
9 సోమ దశమి తె 4-26 గం. వ.
10 మంగళ ఏకాదశి తె 4-42 గం. వ.
11 బుధ ద్వాదశి తె 4-22 గం. వ.
12 గురు త్రయోదశి రా 3-48 గం వ.
13 శుక్ర చతుర్దశి రా 2-39 గం వ.

—నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి.

కొండంత మీ కట్టడాలకు చెదలు, ఎలుకలా అటంకాలు?

ఎంతో మోజుపడి కట్టుకున్న మీ ఇల్లు, ఎంతో కష్టించి నిర్మించిన షాపురూములు, గోదాన్లు థియేటర్లు చెదలు, ఎలుకలు, చీమలు, దోమలు తదితర చిరుప్రాణుల వల్ల అపాలపాలౌతున్నాయా?

అదేదైనామైతే ఈరోజే మాదగ్గరకురండి. మీకట్టడాలను పదిలంగా కాపాడేందుకు, శాస్త్రీయపద్ధతులతో చెదలు నివారణ ఎలుకలు, దోమలు ఈగలవంటి ప్రాణుల సంహారణ చేస్తాం. మీ నిర్మాణాలకు ఏమాత్రం అందం చెడదు; మీ వస్తువులు నాణ్యతకు లోపంరాదు.

ఆధునాతన రీతుల్లో, నవీన విజ్ఞానంతో రూపొందిన మా సేవలు నెల్లూరీయులందరూ పొందాలన్నదే మా ఆకాంక్ష.

పి. జయకుమార్ బి.ఎస్‌సి. (అగ్రి)

ఫ్యుమిగేషన్ & పెస్ట్ కంట్రోల్ సర్వీస్ సెంటర్

సుబేదారుపేట, నెల్లూరు-524 001

ఉత్తరక్రియలు



మా తండ్రి

సిద్దారెడ్డి జయరామరెడ్డిగారు

పండ్లూరు

2-9-85 తేది సోమవారం హఠాత్తుగా స్వర్గస్థులైరి.

వారి ఉత్తరక్రియలు

11-9-85 బుధవారం శిలాప్రతిష్ఠ

12-9-85 గురువారం బ్రాహ్మణ భోజనాలు

పండ్లూరులో మా స్వగృహమునందు జరుగును కావున తెలియజేయడమైనది.

-సిద్దారెడ్డి వెంకటనారసింహారెడ్డి

-సిద్దారెడ్డి రాఘవరామిరెడ్డి

(గండవరం)

శ్రీనివాసులు అంతర్ధానంలో ఎన్నెన్నో అనుమానాలు!

నెల్లూరు న్యాయవాది శ్రీ చివుకుల మాలకొండయ్య సహాయకుడు, తూపిలి శ్రీనివాసులు(42) హఠాత్తుగా అదృశ్యం కావడం ఎన్నెన్నో అనుమానాలకు అస్కారం కల్పిస్తున్నాయి. అంతులేని

అదృశ్యమేనా- అంతం చేశారా?

చిక్కుసమస్యగా పరిణమిస్తూంది శ్రీనివాసులు స్వస్థలం గూడూరు. రెండేళ్ళనుంచి మాలకొండయ్య దగ్గరే పనిచేస్తున్నాడట రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాతపడిన వారి నష్టపరిహారం కేసులు తీసుకుని రావడం అతని పని. మాలకొండయ్య దగ్గర ఈ వ్యాపారంలో పనిచేసేవారు మరొక ఇద్దరు కూడా వున్నారట. కేసులు తెచ్చి కమీషన్ తీసుకుంటుండేవారట వీరు.

జూన్ 8 తేదీ, మాలకొండయ్య దగ్గరే పనిచేసే భక్తవత్సలం అనే వ్యక్తి, గూడూరుకు వచ్చి అడ్వొకేట్‌గారు పిలుస్తున్నారని చెప్పి శ్రీనివాసులను నెల్లూరు తీసుకువచ్చాడట. ఆ పోవడం, మళ్ళీ తిరిగిరానేలేదని శ్రీనివాసులు భార్య శ్రీమతి తూపిలి భ్రమరాంబ పోలీసులకు ఫిర్యాదుచేసింది.

శ్రీనివాసులుకు, మాలకొండయ్యకు కమీషన్‌దగ్గర ఏవో పేచీ వుండేదని, అందువల్ల ఆయనే తన భర్తను మాయం చేసివుంటారన్నది భ్రమరాంబ అనుమానం. పోలీసు రికార్డులో కూడా అమె అదే పేర్కొన్నది. మాలకొండయ్య గారు మాత్రం తనకేమీ తెలియదని, శ్రీనివాసులు 8 తేది తర్వాత ఒకరోజు



తనదగ్గరకు వచ్చినమాట నిజమేకాని, తర్వాత అతనేమైంది తనకు తెలియదని చెపుతున్నారు.

ఎవరికీ తెలియకుండా ఈ శ్రీనివాసులేమైనట్లు? అతను 8 తేది నుంచి కన్పించకుండాపోతే, పోలీసు ఫిర్యాదు 29 తేది చేశారు. ఇంత ఆలస్యం ఎందుకు జరిగింది? మాలకొండయ్య తన భర్తకు చిత్తూరుకు పోయివున్నాడని కొంత కాలం, ఇంకొకరకంగా మరికొంత కాలం చెప్పాడని అమాటలు నిజమేనని నమ్మి తాను వేచిచూశానని అందువల్ల ఆలస్యం జరిగిందని భ్రమరాంబ చెప్తూంది. దీన్ని మాలకొండయ్య తిరస్కరిస్తున్నారు. పోలీసు రిపోర్టు మొదటే ఇవ్వమని తాను మొదట చెప్పానంటున్నారు.

గూడూరు నుంచి శ్రీనివాసులును నెల్లూరుకు రమ్మని పిల్చిన భక్తవత్సలం కూడా, ఈ అదృశ్యం గురించి తనకేమీ తెలియదని చెబుతున్నాడట. వీరిద్దరు 8 తేది రాత్రి గూడూరులో కలిసివుండడం, ఒక రిక్షాడ్రైవరు, మునిసిపల్ ఉద్యోగి ఒకరు చూశారట. అటువంటప్పుడు శ్రీనివాసులు ఎక్కడకుపోయిందీ తనకు తెలియదని, భక్తవత్సలం ఎట్లా చెప్తాడు? ఈ అదృశ్యం విషయంలో అతని భాగం, హస్తం ఏమైనా వున్నాయా?

మాలకొండయ్య, భక్తవత్సలం ఈ కేసు విషయంలో తమను అరెస్టు చేయకుండా 26 తేదీ యాంటిసిపేటరీ బెయిల్ తీసుకున్నారు. ఇందులో తమకే సంబంధం లేకుంటే వీరెందుకు భయపడుతున్నట్లు? వృత్తిలో తన అభివృద్ధిని చూడలేని కొందరు న్యాయవాదులు తనను అప్రతిష్టపాలు చేయడానికి ఈ కేసును వాడుకుంటున్నారని, అందుకే తాను బెయిల్ తీసుకున్నానని మాలకొండయ్య చెప్తాడు.

—తరువాయి 8 వ పేజీలో

బడికి తాళం పెట్టడానికి అయ్యవార్లకు భలేఛాన్సు!

ఆత్మకూరు పంచాయతీ సమితిలో అయ్యవార్లు స్కూళ్ళన్నింటికీ తాళం పెట్టి ఊర్లమీదపడి తిరుగుతున్నారు. గ్రామాలలో వెనుకబడిన తరగతులకు చెందిన వారి సంఖ్య ఎంత, వారి కుటుంబాలలోని సభ్యులెంతమంది, వారి జీవన విధానం

ఆత్మకూరు వార్తలు

లేమిటి? వృత్తులేవి....తదితర వివరాలనీ వీరు సేకరించాలట.

దాదాపు కిందటి వారం నుండి అయ్యవార్లు బడులకు మూత పెట్టి తిరుగుతున్నారు. నిజానికి, సెన్సస్ సేకరణ గురించి శాస్త్రీయ పరిజ్ఞానం వున్నవారు చేయాల్సిన పనులు. అటువంటి వారు, దొరకకపోతే, పంచాయితీరాజ్ శాఖ వారి, ఓటర్ల, రెవెన్యూ శాఖల వివరాలనే అవి సెంట్లు గుర్తుగా ఉపయోగిస్తున్నారు. మంచి లాభం పుణ్యమూ అని, వీటికి పనీపాటా లేదు.

వారినందరినీ వదలి అయ్యవార్లకు ఈ బాధ్యత అప్పగించడం వల్ల గ్రామాలలో తీవ్ర అసంతృప్తి వ్యక్తమౌతుంది. తమ పిల్లలు రోజుల తరబడి చదువు సంధ్యలు లేకుండా కాలం గడపవలసివస్తే ఏ తల్లిదండ్రులకైనా కడుపు మండకుండా ఎట్లా వుంటుంది

పాఠకులు (12వ పేజీ తరువాయి)


వార్తలు తెలిసికోవడమేకాకుండా, పత్రికతో ఇంకటి సౌహార్ద సంబంధాన్ని నెరపుతున్నారనే సంతోషాన్ని వ్యక్తం చేయడానికే, పత్రికలో వస్తున్న కొన్ని శీర్షికలు; వార్తలు ఇక్కడున్న పాఠకులను ఆకర్షించవు, ఉదాహరణకు పెండ్లి వంటి శీర్షికనే తీసుకొండి, స్వయంగా మెచ్చుకోవడమో అభినందాన్ని పంపించుకోవడంకోసమో వ్రాస్తున్నామని కొందరు దురభిప్రాయపడతారు. కాని ఇటువంటివి మేము నెల్లూరుకు బయటవున్న పాఠకులను దృష్టిలో పెట్టుకొని ఇస్తున్నాము. ఇటువంటి శీర్షికలు వార్తలవల్లనే ఇతర జిల్లాలలో, రాష్ట్రాలలో, దేశాలలో వున్న నెల్లూరీయులు తాము నెల్లూరులో వున్నట్లు భావిస్తుంటారు. ఇదిమేము చెప్పనవసరం లేదు; బయట పాఠకులు వెలిబుచ్చుతున్న అభిప్రాయం.

ఒక పత్రిక విలువ, దానిమాటకున్న బలము దాని రాశిని బట్టి వుండదు; దాని పాఠకులనుబట్టి వుంటుంది. జమీన్‌రైతు ప్రత్యేకత అదే స్వోత్కర్షగా చెప్పుకోవడంకాదు; వాస్తవాన్ని ప్రకటించడానికి సాహసించడమే. 'జమీన్‌రైతు'కు కీర్తిదాయకంగా, దాని వ్యాప్తికి కారకులుగా వున్న మా బయటి పాఠకుల పేర్లను, వారున్న ప్రదేశాలను కొన్ని కొన్ని పత్రికలనుంచి సేకరించి వారంవారం ఇవ్వదలచాము.

—సం. జ.

భారతదేశంలో తయారైన 4 Stroke 50cc మోపెడ్

కైనెటిక్ 50 మోపెడ్



ఒక లీటరు పెట్రోలుతో 90 కిలోమీటర్లు ప్రయాణం సునాయాసంగా చేయవచ్చు.

- క్యాడి 50- దడదడలు లేని సుతిమెత్తని శబ్దం
- క్యాడి 50- 4 స్ట్రోక్ ఇంజను అయినందువల్ల 20 శాతం ఇంధనం పొదుపు
- క్యాడి 50- చైన్ డ్రైవ్‌వల్ల పవర్ వృధాపోదు
- క్యాడి 50- ఆయిల్ ఛేంబర్ విడిగా వున్నందువల్ల అన్ని భాగాల "అరుగుదల" తక్కువ
- క్యాడి 50- పవర్‌ఫుల్ జనరేటర్‌వల్ల కటిక చీకటిలోకూడా చాలా కాంతినివ్వగల హెడ్ లైట్లు
- క్యాడి 50- ఇగ్నిషన్ స్విచ్‌తోకూడిన హేండిల్ లాక్‌వల్ల అమిత భద్రత
- క్యాడి 50- 5 ఫ్రీ సర్వీసులు - 6 సంవత్సరములు గ్యారంటీ

– బుకింగ్ డెలివరి, ప్రదర్శన, ట్రయిల్ రన్నింగ్ ఇతర వివరములకు-ఆథరైజ్డ్ బుకింగ్ ఏజెంట్స్

రంగ ఎంటర్‌ప్రైజెస్

ఫోన్లు: ఆఫీసు: 5503 ఇల్లు: 3538
9/7-4-3, ఎస్.ఎస్.సి. బోస్ రోడ్డు
(ఇండియా గ్యాస్ కంపెని ప్రక్కన)
సుబేదారుపేట, నెల్లూరు-524 001

జనవాణి

(3 వ పేజీకొనసాగింపు)

ఎ. సి. పార్కును అందంగా తీర్చిదిద్దండి

నెల్లూరు పార్కు అనేదే లేని మహా నగరం! వున్న పార్కులను చక్కగా తీర్చిదిద్దుకోలేని అసమర్థులం మనం. ట్రాఫిక్ పరిస్థితి మెరుగుకోసం తొలగించినాం. చేయకపోతే ఎ.సి. పార్కు. ఇక ఆంధ్ర పార్కులను నిర్మూలించాలి, ఒకతరంగా సంతోషమే! పేరుకు తప్ప. ఇంతకాలం ఇవన్నీ కొట్లాటలు గానే ఉపయోగపడుతుండినాయి.

మునిసిపల్ అధికారులు పార్కులు తొలగించినందుకు కొంతమేర. కనక మహల్ మండపం నుంచి ఎ. సి. కొమ్మ దాక ఎత్తుగా ప్లాట్‌ఫారంనలె కట్టి, ఎత్తుగా గడ్డిపెంచి ఫ్లవర్ పాట్లు వేస్తే ఎంతో అందం వస్తుంది! సాయంత్రం పూట బాటసారులు కూర్చునేటందుకు కూడా సౌకర్యంగా వుంటుంది. అధికారులు ఈ సూచనను పరిగణనకు తీసుకోవాలని మనవి.

నెల్లూరు —ఎం. వి. కృష్ణారావు

రాజీవ్ తీర్చాల్సిన రెండు సమస్యలు

ప్రధాని రాజీవ్‌గాంధీ మరుకైన నిర్ణయాలద్వారా, సమర్థవంతమైన అమలు ద్వారా దేశ, విదేశాలలో అపారమైన ఖ్యాతిని ఆర్జిస్తున్నారు. పంజాబ్, అస్సాం తదితర సమస్యలను కూడా సునాయాసంగా తేల్చివేశారు.

అయితే వీటన్నింటికంటే ప్రధానమైనవి-దేశాన్ని కబళించివేస్తున్నవి రెండే సమస్యలు. ఒకటి ధరల పెరుగుదల, నిరుద్యోగం. ఈ రెండు సమస్యలను రాత్రికి రాత్రి ఉపన్యాసాలద్వారానో, చట్టాలద్వారానో తీర్చలేరు; శాస్త్రీయ దృక్పథంతో, దూరదృష్టితో సమస్యలను అవగాహన చేసుకుని, సాహసం చిత్తశుద్ధి కలిగిన నిర్ణయాలు తీసుకోవడమే. సమీప భవిష్యత్తులో ఇవి పరిష్కారం కావాలి. రాజీవ్‌గాంధీ వీటిపై తనదృష్టి నిమగ్నం చేసి యువతరాన్ని ఈ సమస్యల వలయం నుంచి బయటపడవేయగలిగితే అయన కీర్తి అచంద్ర తారార్కం నిలుస్తుంది.

ఉప్పలూరు —డి. ఎస్. రావ్.

చెప్పేవి శ్రీరంగనీతులు...

తెలుగుదేశం ప్రభుత్వం చెప్పేదంతా శ్రీరంగనీతులే.... చేసే పనుల సంగతి అడక్కూడదు, భూమిశిస్తు విషయమే తీసుకోండి! అన్నగారు దయార్ద్ర హృదయులవలె, అడిగిన కోర్కెలన్నీ తీర్చే అపర బాంధవుడివలె హావభావాలు ప్రదర్శిస్తూ, ఒక కొత్త సత్యం కనుగొన్న జ్ఞానివలె ఫోజులు కొడుతూ, దేవుడిచ్చిన భూమికి శిస్తేల రైతన్నా.... అంటే జనం పకపకనవ్వి చప్పట్లు కొట్టారు. తర్వాత కానీ తెలుసుకోలేకపోయారు- అది ఎన్నికల సమయమని, అప్పుడు చెప్పినవన్నీ ఒట్టి మాటలేనని.

పేరుకు శిస్తు రద్దుచేశారు. కానీ రూపాయి రద్దుకు రెండు రూపాయల జరిమానాగా ఇప్పుడు నీటితీరువా హెచ్చిస్తున్నారు. ఇంత మోసం ఇంకెక్కడా వుండదు.

గంగవరం —జి. ఆర్. కె. ప్రసాద్

మేము-మీరు

(4వ పేజీ కొనసాగింపు)

పై చక్కటిమునవే అవకాశాలేవీలేవా?

వాగామాంబాపురం-కె. ఎల్. కె. శర్మ

ం ం ం

రిటైర్డ్ ఉద్యోగుల విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును, దాదాపుగా ఎన్. టి. ఆర్. ప్రభుత్వానికి అభిశంసనక్రిందే తీసుకోవాలి.

ప్రభుత్వంలో ఉద్యోగులు చిన్నతప్పు చేసినా, వెంటనే సస్పెండ్ చేసి, ఉద్యోగం పీకి శిక్షిస్తారు! మరి ప్రభుత్వాధినేతగా ఎన్. టి. ఆర్. చేసిన ఈతప్పుకు శిక్ష లేదా?

గతంలో నీలం సంజీవరెడ్డి, లాల్ బహదూర్ శాస్త్రి వంటి నాయకులు స్వల్పమైన తప్పులకుకూడా నైతిక బాధ్యత వహించి పదవులకు రాజీనామా చేశారు. అంతటి త్యాగగుణం, ప్రజాభిప్రాయం పట్ల, ప్రజాస్వామ్య విలువల పట్లవిశ్వాసం మన్నన ఎన్. టి. ఆర్. కు లేవు! కనుకవల్ల ప్రజలే ఆయనకు శిక్ష విధించడం అవసరం.

నెల్లూరు —తూపిలి వనమాలి

NOTIFICATION

1. Name and address of Employer: Superintendent, D. S. R. Govt. Hqrs, Hospital, Nellore.
2. Telephone No. of the employer if any: 5000
3. Nature of Vacancy: Temporary
4. Type of work required (Designasiou: Dark Room Assistant
   - a) Description of Duties: Developing, fixing, watching, of exposed X-Ray films, cleaning of cassetts, screens etc., and any other to be entrusted by his superior.
   - b) i) Essential: Successful completion of D R.A Course in a recognised institution.
   - ii) Desirable: Preference can be given with higher qualification is C. R. A.
   - c) Age limit if any: 25 years for forward caste and 5 years relaxation to B. C. S. T. & S. C.
   - d) Whether women are elegible: Yes
5. Number of vacancies: One
   - a) Regular: —
   - b) Temporary: Yes.
6. Pay and Allowances: Rs. 450-15-660-20-700 + Usual allowances as per rules in force.
7. Place of work: D.S.R. Govt. Hqrs, Hospital, Nellore
8. Probable date of which the vacancy will be filled: Immediately after Selection
9. Particulars regarding interview:
   - a) Date of inteview: 19-9-1985
   - b) Time of interview: at 11-00 A. M.
   - c) Designation & address of the person to whom applicant should report.: Superintendent, D. S. R. Govt. Hospital, Nellore-524 004
10. Whether there is any obligation or arrangement to giving preference to any category of persons such as SC,ST Ex-Serviceman, Physically handicapped person.: Open Competition
11. Any other relevent information: Nil

Dr M. YANADI NAIDU M. S.,
Superintendent, DSR, Govt. Hqrs, Hospital,
NELLORE.

చినరెడ్డి పద్యాలు

అడిగినంత డబ్బు

అడిగినంతడబ్బు అదాయమొస్తుంది
సినిమాలో కవిని జేస్తేగాని
మంచిధాన్ని పోతె వస్తానేరాదు
అలోచించుకోండి అగ్రావర్ణంది!

కవిని మందుకొర్చి గాడి బెత్తేదాలు
ఏదబట్టి డబ్బు వెలికొల్ల
మనము ముట్టుకుంటె మట్టిజంగ కొద్ది
ఎటుకవిల్ల మదవుతెగగొద్ది!

కవులపేరు చెపితె కవ్వోకతేస్తుంది
లచ్చిమత్త కాదు లాభసాటి,
నమ్మకంకి యిట్టి నవ్వటాలకర్మాసు
ప్రతిభలాను యాడు పాడంబెడితె?

ఏమితప్పుజేస్తె ఏపాపమొనరిస్తె
కవిగబుట్టి నయడు కటకటలను,
ఏమినోమునోస్తె ఎంతపుణ్యంజేస్తె
పేదగాంచు నిజమగకయ్యె యిట్టి!

నిరక్షరాస్యత నిర్మూలన

ముందుకాలపు గాంధి గాడీకమ్ము
అన్ని టిల్లోగాడు కొన్నిల్లో,
పట్టుబట్టి పంచిపెట్టాలనటారు
చదువుసాము, ధర్మపంకమ్ము!

చదువుకోవి నడదు సాటిం చెదేముంది
తమ్ములాట వాకడె తస్తిపట్లు,
పదవికాంక్షదాహం అధికారవ్యామోహం
పట్టపగలు ఎన్నొ పదితనాల!

ఏనుకిస్తు బుద్దుడే విశ్వవిద్యాలయాల్లో పట్టభద్రులైరి? వీరి
విద్య అవసరమ్ము, వీరుచెప్పే అంత
బోణిగాను నేను వో ప్రభాకి!

తప్పుజేసి ఎట్లొ తప్పించుకుంటారు
చదివినోడు, ఏమిచదవనోడు
తప్పుజేస్తె నిజము చెప్పిసారేస్తారు
యింతెతెలద, కొంతకొంత ప్రాశ!

చదువుపెద్దదైయ్యి కొత్తజ్ఞానమ్ము
ఎక్కువైయ్యకొద్ది ఎదిగేకొద్ది
అంతకంత అహము విసిరి యీనాటి
యువతరంలో పైకి వుబుకుతుంది!

కాకులగొట్టి గ్రద్దలకు

ఊడబెరికినాడు వున్నవుద్యోగుల్ని
పెత్తమెత్తునాడు పేదసాద
సాదనెపము, తరిమికొట్టినట్టి గద్దలక్కా
పంచు ముఖ్యమంత్రి మంచిపేర్మ!

ఎగువకోర్టుతీర్పు మొగనెత్తు, పెద్దేడి
కొరడు ప్రాణలాట కొరకరాని
కొయ్యైయ్యి, పుట్టగొత్తరాజ్యాంగమ్ము
పట్టువిడువుకేదు ప్రతిదినంతె!

నెల్లూర్లో ముఖ్యమంత్రి

ఆంధ్రముఖ్యమంత్రి అడుగిడితె నెల్లూరు
పట్టణంలో పరగానవగు చిన్న
పెద్ద టౌనులన్ని పేవల్లాజూడాను
కవిని యేమబోల కట్టాజూళ్ళ!

కుంభవృష్టి

కుంభవృష్టి వెంటవెంటకురిపిస్త, తెప్పిస్త
గంగపటము, శిష్యుడు లింగమూర్తి
మాటతగ్గరోదు మావాడు, రైతన్న!
తరికి కట్నమెంత? కామకెంత?

——

లండన్‌లో
అమెరికాలో
ట్రైనింగ్‌పొంది, మద్రాసులోవున్న ప్రముఖ
దంత వైద్యనిపుణుడు
డా. వెంకటేష్ M.D.S.
ORTHO DONTIST
ఎత్తుపళ్లను సరిచేయుటలో,
పర్మనెంటు పళ్ళు కట్టుటలో
ప్రముఖులైన వీరిని
కలుసుకోదలచినవారు

ప్రతినెల రెండవ శనివారం

ఈ చిరునామాలో కలవవచ్చును.
డా. హరిశ్చంద్రారెడ్డి B. D. S.
దంత వైద్యశాల
రామచంద్రారెడ్డి ఆసుపత్రిప్రక్కన
నెల్లూరు, ఫోన్ : 5060

దూరప్రయాసములకు లోనుకాకుండ
నెల్లూరులోనే ఈ అధునిక వైద్య
సదుపాయాన్ని పొందండి.

డాక్టరు గారు
ఈనెల 14తేది వస్తున్నారు

* అభినందనలు *

మా మిత్రుడు
డా॥ పి. శ్రీనివాసులు
4-9-85 తేది బుచ్చిరెడ్డిపాళెంలో ఎక్స్-రే మరియు
క్లినికల్ లాబొరేటరీలతో నూతనంగా
రామచంద్రా నర్సింగ్ హోమ్
ప్రారంభించిన సందర్భంలో మా హృదయపూర్వక
శుభాభినందనలు


కె. మల్లికార్జునరెడ్డి
అడ్వొకేట్
యస్. శివకుమార్ రెడ్డి

నెల్లూరు ఐ. టి. ఐ.- తప్పొకరిదైతే శిక్ష ఇంకొకరికా?

ఇటీవల జరిగిన సంగటన విద్యార్థి-నెల్లూరు ఐటిఐ అధికార్లలో ఒకరి. ఈ విద్యాసంవత్సరం ఐటిఐలో పలు అవకతవకలు జరిగాయి. వాటిలో అడుగు పై చిలుకు దుర్వినియోగం ఒకటైతే, సీట్ల కేటాయింపులో అక్రమం రెండవది. వీటికి బాధ్యులెవరో తెలియక పోయినా నిర్లక్ష్యం లేకుండా మగ్గురు సీనియర్ గుమాస్తాలను సస్పెండ్ చేశారట. వారిపై మూడు నెలలనుండి విచారణ జరిపించడం కాని, తీర్పు ఇవ్వడం కాని చేయడం లేదట.

ఐటిఐ అడ్మిషన్లలో ఆర్థిక లావాదేవీలు పై చిలుకు కిందుగా జరిగాయట. అసలు ప్రిన్సిపాల్ ప్రధాన బాధ్యుడు. ఆయనకు సంబంధం లేకుండా ఏదీ జరగదు. తాకడాపికి ఐటిఐ నుండి తొలగించిన మొత్తం 65 మంది విద్యార్థుల్లో 35 మందికి డాయింట్ కలెక్టర్ సంతకం లేక సీట్లు రద్దయితే, 30 మందికి మెరిట్ కు విరుద్ధంగా సీట్లు ఇచ్చారట. ఈ దరఖాస్తులపై ప్రిన్సిపాల్ సంతకాలు చేశారు. ఇవన్నీ పట్టించుకోకుండా, ఇద్దరిని ప్రిన్సిపాల్ ను బలిపశువులు చేసి, తమను సస్పెండ్ చేశారని, ఈ అవకతవకలలో వాస్తవానికి ఎవరిది బాధ్యత అనేది గుర్తించాలని వీరంటారు.

నెల్లూరు సంగతులు



31 తేది నెల్లూరులో జరిగిన విశ్వకవి రవీంద్రుని జయంతిసభలో తిరుపతి రిజిస్ట్రారు ప్రిన్సిపాల్ వై. వి. రమణను సన్మానిస్తున్న పి. వి. రమణారెడ్డి.

లేదు; అటువంటిది, ఈ దబ్బు గోల్మాలులో ఆయనను వదిలేసి ఒకయుడి సి వి సస్పెండ్ చేశారట. తమాషా ఏమిటంటే, ప్రిన్సిపల్ గారు తర్వాత అడిగిన మొత్తం అంతా అణాపాటు జమ కట్టేసారట. అంటే దీనికి కారకుడు తానే అని ఆయన అంగీకరించినట్లేకదా. ఇంకా మాకు శిక్ష ఎందుకంటారు, గుమాస్తాలు!

సీట్ల కేటాయింపులో జరిగిన అవకతవకలకు కూడా పూర్తిగా ప్రిన్సిపాలే బాధ్యుడని వీరి ఆరోపణ. ప్రభుత్వం విచారిస్తే, గుమాస్తాలు చెప్పేదాంట్లో నిజం లేకుండా పోలేదనిపిస్తుంది. అధికారులు ఎవరినో రక్షించడం కోసం, ఇంకెవరినో శిక్షించడం భావ్యంకాదు. తక్షణం ఈ సంఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి దోషులను గుర్తించడం మంచిది.

ఎదురుచూపు

సింహపురి శ్రీరత్నమా!
విజులొలికే మాణిక్యమా!!

ముఖ్యమంత్రి నిస్తాడని
ముస్తాబు మొదలెట్టేవా!
ముగుస్తుందా నీ ముస్తాబు
ముహూర్తాల వేళకైనా!

కళకళలాడుతూ నీవు
కట్టు బొట్టు సవరించి
కంటికి కాటుకదిద్ది
క్రీగంటనే చూశావా!

ఎండ పొద్దుకెళ తాక
ఎదురు చూపు సరిపోయె
కాటుక ముమ్మ కంట్లోబడి
కంటి నీరు చెరువాయె!

—బత్తుల శశి
ఎం. ఎ., ఎం. ఇడి.

విజయమహల్ గేటు- ఏమిటి నిర్లక్ష్యం?

విజయమహల్ లెవల్ క్రాసింగ్ గేటు, ట్రాకు మూసేటప్పుడు జనాభాకు కావలసినంతగా పెరిగిపోయిన రోజుల్లో సమస్యగా పరిణమించింది. గంటకొకసారి గేటు వేస్తారు; అరగంట కాని తియ్యరు; ఇరువైపులా మైలు దూరం వాహనాలు నిలిచిపోతున్నాయి. ఆ గేటు దాటాలంటే మరొక అరగంట వ్యవధి కావాలి. మధ్య మధ్యలో ట్రాఫిక్ జామ్ లు ప్రాణం పోతుంది.

ఇక్కడొక రైల్వే అండర్ బ్రిడ్జి కట్టాలనే ప్రతిపాదన చాలా ఏళ్ళనుంచి మునిసిపల్ ఆఫీసులో పడి మూల్గుతోంది. దాన్ని అమలుచేస్తామనే ఆలోచన అధికార్లకు లేదు, ఎమ్మెల్యేలాంటి నాయకులకూ లేదు. ప్రజల సమస్యలంటే ఇంత నిర్లక్ష్యమా? దీనికి పరిష్కారం లేదా?

ప్రమాదాలు : చావులు

గతవారం నెల్లూరు టౌనులో చాలా ప్రమాదాలు జరిగాయి. 28 తేది ఉదయం శ్రైం పోలీసు స్టేషనుకు ఎదురుగా వేగంగా సైకిల్ లో పోతుండిన కొండయ్య (60) అనే వృద్ధుని లారీ గుద్దింది; అతనక్కడికక్కడే మరణించాడు.

నవాబుపేటలో 29 తేది ఉదయమే, నడిచి పోతుండిన ఒక యువతి బస్సు కింద పడి తీవ్రంగా గాయపడింది.

పెన్నా బ్రిడ్జిపైన, అదే ఉదయం 9 గంటలకు సైకిల్ పై పోతుండిన పాపల గురవయ్య (45) అనే వ్యక్తిని లారీ ఢీకొంది. అతను ఆసుపత్రిలో మరణించాడు.

28 తేది రాత్రి ఆటోరిక్షా బోల్తాపడి పలువురు గాయపడ్డారు.

ఎ. పి. ఎ 4460 అనే లారీ రోడ్డు ప్రక్కనున్న వ్యక్తిని, క్లీనరు డ్రైవరు లేని సమయంలో లారీ కదలి గుద్దింది. (25) అక్కడికక్కడే మరణించాడు.

విశ్వకవి జయంతి

విశ్వకవి రవీంద్రుని జయంతి సభ టౌన్ హాల్ లో జరిగింది. కవీంద్రునిపై ప్రసంగిస్తూ, ఆయన తేజోమయమైన తన కవిత్వం ద్వారా భారతీయ సంస్కృతిని ప్రపంచానికి అందజేశారని, తిరుపతి రిటైర్డ్ ప్రిన్సిపల్ శ్రీ వై. వి. రమణ అన్నారు. వ్యాస, వాల్మీకి కాళిదాసాది భారతీయ కవుల భావాలే ఆయన కవితల్లో ప్రతిఫలిస్తాయి; వాటిలో ఘర్షణకు వివాదాలకు తావులేదు. ఆయన కవిత్వంలో అనిర్వచనీయమైన ఆత్మశక్తికూడా దాగివుంది; సత్యం, జ్ఞానం, ఆనందం వెల్లివిరుస్తాయందులో! ఆయన మనకు ఆరాధ్యుడు. మన సంస్కృతీ వికాసానికి ఒకపడిగా ప్రతిష్ఠించగినవి ఆయనవి కవితలు అన్నారు శ్రీ వై. వి. రమణ. కవీంద్రుడు కవితలను పాఠాలుగా విద్యాసంస్థలలో ప్రవేశపెడితే, విద్యార్థులలో నైతిక భావాలను పెంపొందించడానికి అవకాశం ఏర్పడుతుందన్నారాయన.

సభకు అధ్యక్షత వహించిన నెల్లూరు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీ ఎస్. ఎ. సమర్ రవీంద్రుని కవితా గుణాన్ని గాంధీజీని మనోజ్ఞంగా వివరించారు. జాతీయతను ప్రబోధించడంలో, దేశభక్తిని రగుల్కొల్పడంలో కవీంద్రుడు ఒక వినూత్నమైన మార్గం అవలంబించాడని ఆయన చెప్పారు.

అడ్వొకేట్, సాహిత్య పిపాసి శ్రీ పి. వి. రమణారెడ్డి తన తల్లి స్వర్గీయ పూనూరు వెంకటసుబ్బమ్మ స్మృతి చిహ్నంగా, శ్రీ రమణగారిని మాటపడార్లు, శాలువాతో సత్కరించారు. వర్ధమాన సమాజం ఈ కార్యక్రమం నిర్వహించింది. కార్యదర్శి శ్రీ అగస్త్యరెడ్డి వెంకురెడ్డి స్వాగత వందన సమర్పణలు గావించారు.

జమీన్ రైతు చందా

సంవత్సరం చందా	40-00
ఆరునెలలకు ,,	20-00

కదిరి ప్రిన్సిపల్ డి॥ ము॥ కోర్టులో

E. P. No. 17 of 85

O. S. No. 34 of 79

ఎస్. అప్సర్ . . . . —డి క్రీహోల్డరు
డి. . . . . . —జె. డి. ఆర్.

వేలం నోటీసు

పై దావా డిక్రీహోల్డరు D.Hr. సదరు డిక్రీదారు కట్టుకోవలసిన J.Dr. హక్కు. స్వాధీన అనుభవములోగల క్రింది షెడ్యూలు భూమిని కోర్టుద్వారా వేలము జరుగుట తీసుకొనవచ్చును. సదరు భూమి పైకోర్టులో 7-10-85 తేది ఉదయం 10-30 గంటల మొదలు సాయంత్రము 5-30 గంటల లోపల బహిరంగముగా వేలము వేయబడును. కొనదలచినవారు పై తేదీన వేలమందు పాల్గొని కొనవచ్చును.

షెడ్యూలు

అనంతపురము R D కి చేరిన కదిరి S R D కి చేరిన వేపరాల గ్రామం పొలములో ఉన్న Govt. Dry S No. 310-3 Ac- 2-50 Cents పూరా

డిహో విలువ రు. 1500-00
అమీనా విలువ రు. 15000-00

పై మరియు కదిరి ADB బ్యాంకుకు ఉన్న ఋణము రు. 5800-00 వడ్డీ రు. 3000-00 లకు లోబడి యున్నది.

— గేర్ల సత్యనారాయణ గుప్త
డి. హో. తరపు వకీలు

నెల్లూరు ప్రి॥ డి॥ ము॥ కోర్టులో

O S No. 35/85

శేషరెడ్డి వింధ్యావళమ్మ —వాది

ఆంధ్రప్రదేశ్ NGO's అసోసియేషన్ నెల్లూరు టవున్ యూనిట్ నెల్లూరు రెప్రజెంటెడ్ బై ఇట్స్ సెక్రెటరి —ప్రతివాది

ఆంధ్రప్రదేశ్ NGO's అసోసియేషన్ నెల్లూరు టవున్ యూనిట్ నెల్లూరు రెప్రజెంటెడ్ బై ఇట్స్ సెక్రెటరి వారికి—

యీ నెంబరు దావా ప్రోనోటు మీద రు. 3034-82 లు రాబట్టుకొనుటకు మీమీద దావా వేశారు. దున వీరిని తరఫున 16-9-85 తేది ఉదయం 10-30 గంటలకు పై కోర్టుకు హాజరై తెలుపుకోని లేనియెడల మీ ఏకపక్షముగా డిక్రీ చేయుటకు తెలుపడమైనది.

—J C S అమరనాథ్, వాది అడ్వొకేటు

సంబంధంలేదు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునదేమనగా. నా భార్య వి. విజయలక్ష్మి (లేట్ గ్రిద్దలూరు సుబ్బారావు కుమార్తె) ఆత్మకూరు వాస్తవ్యుడు దాగలమూరి పెంచలయ్య షరాఫ్ బజార్ లోటి 17-8-85 తేది రాత్రి వెళ్ళిపోయినది. ఇద్దరు ఆడపిల్లలలో పెద్దబిడ్డను ప్రశాంతి (2) తనతో తీసుకొని పోయినది. చిన్నబిడ్డ లావణ్య (9 నెలలు) వదలి పోయినది. సదరు విజయలక్ష్మికి తనవివాహమునకు ముందే సంబంధం ఉన్నట్లు. అతనిని ప్రేమించి నట్లు అమె కాబురులవలన తెలుస్తున్నది.

ఇకమండి అమెను, అమె తీసికెళ్ళిన పెద్దబిడ్డ ప్రశాంతికి నాకు ఏవిధమైన సంబంధంలేదు. ధనమునకుగాని, ఇతర విషయాలకు గాని అర్హురాలు కాదని తెలియజేస్తున్నాను.

ఆత్మకూరు
31-8-85 వి. నారాయణరావు

OPENING SHORTLY

COLOUR

Auto Xerox

AUTO XEROX
Jonnalagaddavari Street
NELLORE-524001
Phone : 3649

ప్రకటన

కోయి వెంకటేశ్వరరావు. కోయి హైమావతి మైనర్లు తరఫున పెంట్యాల గ్రామం ఆస్తిని అమ్మటకు ఏలూరు జిల్లా కోర్టువారి సమక్షంలో విక్రయం O P No. 226/85 పిటీషను దాఖలుచేయగా 16-10-85 తేదీకి వాయిదా వేసినారు, కాబట్టి ఆ తేదీ లోపుగా ఎవరికైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియపరచుగోర్తాము.

పి. వి. రంజా
పిటిషనర్ల తరపు అడ్వొకేటు

నెల్లూరు 1వ అ. డి. ము. కోర్టులో

E P. No. 283 of 77

O. S. No 740 of 77

గండవరపు వెంకరత్నమ్మ —వాది
మాలకొండారెడ్డి కాంతమ్మ —ప్రతివాది

ఈ నెంబరు ప్రతివాదికి లాకు దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టు వారివలన కోర్టుహద్దు తేది 7-10-85 ఉదయం 10-30 గంటలకు బహిరంగముగా వేలం వేయబడును పాటదార్లు హాజరై పాట పెట్టుకొనవచ్చును

— షెడ్యూలు —

నెల్లూరు డి॥ స॥ ఇందుకూరుపేట స॥ డి॥ చేరిన ఇందుకూరుపేట తాలూకా పేమూరు గ్రామంలో నెం. 1 వార్డు డోర్ నెం. 109 సిమెంటు రేకుల ఇల్లు పడమర కొండూరు నెల్లూరు రమణయ్య ఖాళీస్థలం ఉత్తరం నెల్లూరు రమణయ్య ఇల్లు పడమర మెయిన్ రోడ్డు తూర్పు మాగుంట రఘువరెడ్డి దక్షిణం షెడ్డు ఈతోపి 7 అంకణములు కట్టుబడిగల సిమెంటు రేకుల ఇల్లును 3 అంకణముల కట్టుబడిగల వసారా యున్నా ఈ యింట్లకు అమర్చిన తలుపులు ద్వారబంధములు కిటికీలు అనుగుణంగా పైకప్పు సామాను యావత్తున్నూ, ఈ యిండ్లకు సంబంధించిన శిస్తు హక్కులు 14 అంకణములున్నూ

వాది క్రయం రు. 6000-00
అమీనా క్రయం రు. —

—J C S అమరనాథ్
వాది అడ్వొకేటు

బలాది లేహ్యం

బలానికి ఆరోగ్యానికి అద్భుతమైనది

బలహీనత, గుండెదడ, ఆయాసము బల్డ్ ప్రెషర్ లను తగ్గించి జీర్ణశక్తి, రక్తవృద్ధి ధాతుపుష్టి బలము కలిగించును 200 గ్రా॥ సీసా రు. 20 లు మా ఆయుర్వేద ఔషధములు లభించును, అన్ని మందుల షాపులలో దొరకును

జనార్దన ఆయుర్వేద ఫార్మసీ
4/607 ఉస్మాన్ సాహెబ్ పేట, నెల్లూరు

జమీన్‌రైతుపై విదేశీ పాఠకుని స్నేహానురాగం!

నెల్లూరీయులతో 'జమీన్‌రైతు'కు 'జమీన్‌రైతు'తో నెల్లూరీయులకు తీరని అనుబంధం; విడరాని స్నేహం. వారు ఏ దేశంలోనైనా వుండనీ, ఏ రాష్ట్రంలోనైనా వుండనీ; వారు ఉద్యోగులు కానీ, విద్యార్థులు కానీ, వ్యాపారులు కానీ; ఏ వర్గానికి చెందినా, రాజకీయంగా ఏ అభిప్రాయాలు కలిగి వుండినా, ఏమి చేస్తుండినా వారికి జమీన్‌రైతు కావాలి; వారిని జమీన్‌రైతు పలకరించాలి .... 'జమీన్‌రైతు' వుంటే నెల్లూరులో వున్నట్లేనని వారు భావిస్తారు. ఎక్కడున్నా నెల్లూరి నుండి వచ్చే వార్తా ప్రాధాన్యంతో, అందించగలుగుతున్నదని 'జమీన్‌రైతు' ఆనందిస్తుంది. ఈ పరస్పర స్నేహానుబంధం కలకాలంగా కొనసాగుతూనే వుంది.

మీకు ఆశ్చర్యం కలుగవచ్చు. వైట్‌హౌస్ విశ్వంతంలో వున్న పెద్దలకు కూడా 'జమీన్‌రైతు' కావాలి. మొన్ననే విశాఖపట్నం మైలుమంతి ఒక రాజకీయ నైత్రి వ్రాశారు." ఇక్కడున్న మన నెల్లూరుజిల్లా కాన్‌వెంట్ 'జమీన్‌రైతు' ద్వారా మనజిల్లా వార్తలు తెలుసుకుంటూటారు".

సౌదీ అరేబియాలో విదుదాలతో శ్రీ కృష్ణంరాజు అనే పాఠకుడు వ్యాపారం చేస్తున్నాడు. దూరంగా వున్న వారిలో దేశభక్తి, నాయకులపట్ల ప్రేమాభిమానాలు ఎంత అపారంగా వుంటాయో స్వతంత్రదినమైన ఆగస్టు 15 తేది మాకు వచ్చిన లేఖలవల్ల విదితమవుతుంది.

"....ఇక్కడ పనిచేసే వారిలో ఎక్కువమంది పాకిస్తానీయులు; ఈజిప్టు, సిరియా, ఫిలిప్పైన్స్‌వారు వున్నారు. భారతీయులలో 3 శాతం. తమిళనాడుకు చెందినవారు ఎక్కువ. మన ప్రధాని రాజీవ్‌గాంధీనిగూర్చి ఇక్కడున్న ప్రతిదేశస్థుడూ చాలా గొప్పగా భావిస్తున్నారు.

అరేబియా పత్రికలో రాజీవ్‌కు ప్రశంస

అది ఇక్కడ మాకు గర్వకారణంగా వుంది."

ఇదీ రాజు గారి లేఖాంశం. రాజా అజానుకోటి జద్దానుండి వెలువడే అధిక ప్రచారంగల ఆంగ్ల దినపత్రిక "అరబ్ న్యూస్" లో ప్రధాని రాజీవ్ గాంధీని గూర్చి వ్రాసిన సంపాదకీయం; గుజరాత్ అల్లర్లను గూర్చి పత్రికలలో ఆ పత్రికలోనే ఒక పాఠకుని లేఖకు జవాబుగా మరోపాఠకుడు వ్రాసిన జాబు- ఈ రెండు కటింగులు పంపారు.

"RAJIV THE PEACE-MAKER" అనే శీర్షికతో "కొత్త చీపురు శుభ్రంగా చిమ్ముతుంది అన్న పాతసామెతకు కొత్త వ్యాఖ్యానం భారత దేశపు రాజీవ్‌గాంధీ" అని ప్రారంభమైన ఆ పత్రిక సంపాదకీయం పంజాబ్, అస్సాం సమస్యల పరిష్కారంలో రాజీవ్ ప్రదర్శించిన రాజనీతిజ్ఞతను, నైపుణ్యాన్ని: రాజకీయంగా అనుభవం లేకపోయినా ఇతర సమస్యల పరిష్కారంలో అతను చూపిన ఓర్పు నేర్పులను గొప్పగా ప్రశంసిస్తూ, ఆయన కొనసాగితే భారతదేశపు మహానాయకులలో ఒకరుగా, అసాధారణమైన కుటుంబంలో అపూర్వవ్యక్తి కాగలరనే అభిప్రాయంతో ఆ సంపాదకీయం ముగుస్తుంది.

గుజరాత్ అల్లర్లకు సంబంధించి ఆ పత్రికలో ఎవరో భారత ప్రభుత్వానికి మతతత్వాన్ని ఆపాదిస్తూ వ్రాసిన ఒక లేఖకు జవాబుగా, భారతదేశంలో ముస్లింలు ఏ విధంగా స్వేచ్ఛాస్వాతంత్ర్యాలను, సమానావకాశాలను అనుభవిస్తున్నది సోదాహరణంగా ఒకరు వ్రాశారు.

ఇదంతా ఎందుకు వుదహరిస్తున్నామంటే జిల్లా బయటవున్న మా పాఠకులు జమీన్‌రైతును చదివి స్పందిస్తారని

—[illegible]

Golden Opportunity

Only two flats available in our Complex. Newly built delux two bed room flats thousand Sq. feet each, beautiful attached baths spacious sitout, with lift facility in posh locality. Near R T C Bus stand at tekkemitta, Nellore, for immediate sale at reasonable rates

Contact :

Sri Raghava enterprises,
Tekkemitta, Nellore.
Phones : 4784, or 3700

మా

నిర్మల డీలక్స్

మరొకసారి రుచిచూడండి **10** పైసల వక్కపొడిని

పోలికలనుచూచి మోసపోకండి

నిర్మల నశ్ పౌడరు మ్యానుఫ్యాక్చరింగ్ కంపెని
ట్రంకురోడ్ — నెల్లూరు – 524 001
Phones, Off. : 3795. Res. : 3796. Shop : 4796

మంచికి, మానవతకు పరిహద్దులు లేవని నిరూపించిన
దయాసాగరుడు, సహృదయశేఖరుడు

శ్రీ ఆల్తూరు రామరెడ్డి

నవమ వర్థంతి

(9-9-85 తేది)

సందర్భంలో ఆయన పవిత్ర స్మృతికి

ఇదే కర్పూరనీరాజనం

–బంధుమిత్రులు



Edited, Printed & Published by N. Sree Ramamurthy, Printed at The Zamin Ryot Press, Thippirajuvari Street, Nellore (A. P.)